




# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 210 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 28 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 210 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 28 WEDNESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00


## జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఇమేజ్ పెరుగుతోంది

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు




అమరావతి: ఏపీ ఎన్నికల్లో ప్రజాతీర్పును వైకాపా వక్రీకరిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. 11 సీట్లకే పరిమితమైనా ఇంకా మార్పు రాలేదని దీన్ని బట్టే అర్థమవుతోందని మండిపడ్డారు. సామాన్యుడికి ప్రభుత్వం అండగా ఉంటుందనే ధైర్యం కల్పించేందుకే సెప్టెంబర్ 1 నుంచి రెవెన్యూ సదస్సులు పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యారని తెలిసి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి చెప్పారు. "చంద్రబాబు సీఎం అయిన తర్వాత జాతీయ స్థాయిలో ఏపీ ఇమేజ్ పెరుగుతోంది. నాయకులు-ప్రజలకు అనుసంధానం కొనసాగేలా ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్ సత్ఫలితాలు ఇస్తోంది. నిత్యం ప్రజలతో మమేకమై ఉండేందుకే ప్రజా సమస్యలు స్వయంగా స్వీకరించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చడంతోపాటు సమస్యలు పరిష్కరిస్తున్నాం"అని మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ఇటీవల జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోందని, నివేదిక అందిన తర్వాతే దానిపై మాట్లాడతానని చెప్పారు. ఎయిర్ క్రాష్ ప్రమాదాలకు సంబంధించి విమానయాన శాఖలో విచారణ నిమిత్తం ప్రత్యేక దర్యాప్తు సంస్థ ఉందన్నారు.

## జమ్మూకశ్మీర్ ఎన్నికలు.. నిషేధిత సంస్థ మాజీ సభ్యుల నామినేషన్



దిల్లీ: జమ్మూకశ్మీర్ శాసనసభకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ విడత పోలింగ్‌కు నామినేషన్ దాఖలు చేయడానికి ఇవాళే(మంగళవారం) చివరిరోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఈ క్రమంలో నిషేధిత సంస్థ 'జమాతే ఇస్లామీ-జమ్మూకశ్మీర్'కు చెందిన పలువురు మాజీ సభ్యులు నామినేషన్ వేసి, ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సంస్థ మాజీ చీఫ్ తలత్ మాజీద్, సర్జన్ బర్కతీ, సయార్ అహ్మద్ రేషీ తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా నామ పత్రాలు సమర్పించారు. జమాతే ఇస్లామీ.. జమ్మూ- కశ్మీర్‌లో అతిపెద్ద రాజకీయ, మతపరమైన సంస్థ. దీనికి పాఠశాలలు, ఇతర సామాజిక మౌలిక సదుపాయాలతో కూడిన భారీ నెట్‌వర్క్ ఉండేది. అయితే, ఈ సంస్థ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. 1990ల్లో కశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థ అయిన 'హిజ్బుల్ ముజాహిదీన్'కు సైద్ధాంతిక మార్గదర్శిగా దీనికి పేరుంది. ఈ క్రమంలోనే.. 2019 ఫిబ్రవరి 28న కేంద్రం దీన్ని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ నిషేధాన్ని పొడిగించారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించామని కేంద్రహోం మంత్రి అమిత్ షా ఆ సందర్భంగా తెలిపారు. 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. చివరిసారి 2014లో ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఈసారి మూడు విడతల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. తొలిదశలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండు, మూడు దశల్లో వరుసగా 26, 40 స్థానాలకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇదిలా ఉంటే.. భాజపా 29 మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితాను తాజాగా విడుదల చేసింది.

## స్క్రాపేజ్ సర్టిఫికెట్‌తో వాహనాలపై డిస్కౌంట్



న్యూఢిల్లీ : పండగ సీజన్ వేళ.. వాహన తయారీ సంస్థలు వినియోగదారులకు తీపి కబురు అందించాయి. సాధారణంగా ఏటా తగ్గింపు ధరలతో వాహనాలను కొనుగోలు చేసే వీలు ఉంటుంది. అయితే.. స్క్రాపేజ్ సర్టిఫికెట్ ఉన్నవారికి మాత్రం మరింత డిస్కౌంట్ ఇవ్వనుంది. పాత వాహనాలను ఇచ్చి డిస్కౌంట్‌లో కొత్త వాహనాలను తక్కువ ధరకే పొందే సువర్ణ అవకాశం కల్పించాయి. కాలం చెల్లిన వాహనాలను తుక్కుగా మార్చిన తర్వాత ఈ సర్టిఫికెట్‌ను అందిస్తారు. ఈ విషయాన్ని ప్రముఖ వాణిజ్య, వాహనాల తయారీ సంస్థలు తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించాయి. స్క్రాపేజ్ సర్టిఫికెట్ ద్వారా పాత వాహనాలను తీసుకొని తక్కువ ధరలో కొత్త వాహనాలను అందించే ప్రతిపాదనను అన్ని సంస్థలు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా పేర్కొన్నాయి. సురక్షితమైన, సమర్థవంతమైన వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ ప్రకటన చేసినట్లు తెలిపాయి. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వాహన తయారీ ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్స్ పరిశ్రమలోని కీలక సమస్యలపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. "ఈ సమావేశంలో కేంద్రమంత్రి ఫ్లీట్ ఆధునికీకరణ, సర్క్యులర్ ఎకానమీ ప్రాముఖ్యతను గురించి చర్చించారు. వివిధ వాణిజ్య వాహన తయారీదారులు డిపాజిట్ సర్టిఫికెట్‌పై పరిమితి కాలాన్ని తగ్గించేందుకు అంగీకరించారు" అని ప్రకటనలో పేర్కొన్నారు. వాణిజ్య వాహన తయారీదారులు కాల పరిమితిని రెండేళ్లకు తగ్గించేందుకు సిద్ధమవ్వగా.. ప్యాసింజర్ వాహన తయారీదారులు ఏడాది పరిమిత కాలానికి తగ్గింపులను అందించేందుకు సిద్ధమయ్యాయని తెలిపింది. ఈ స్క్రాపేజ్ సర్టిఫికెట్ విధానం పాత వాహనాల వినియోగాన్ని తగ్గించి సురక్షిత వాతావరణాన్ని కల్పించేందుకు సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## సెప్టెంబర్ 17 నుంచి రెండో విడత ప్రజాపాలన: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: సెప్టెంబర్ 17 నుంచి 10 రోజుల పాటు రెండో విడత ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వైద్యారోగ్యశాఖ ప్రాజెక్టులపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాల కోసం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. మరో వైపు రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ కార్డులతో పాటు హెల్త్ కార్డుల జారీ కోసం అవసరమైన వివరాలు సేకరించేందుకు సెప్టెంబరు 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు మొదటి సారి గోషామహల్‌లో నిర్మించ తలపెట్టిన కొత్త ఉస్మానియా ఆసుపత్రిపై కూడా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రానున్న యాభై ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం కోసం భూబదలాయింపు ప్రక్రియ, డిజైన్లు, ఇతర ప్రణాళికలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల అనుసంధానికి ప్రణాళికలు చేయాలని చెప్పారు. గోషామహల్‌లోని సిటీ పోలీస్ అకాడమీకి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు గొట్టిపాటి



అమరావతి,ఆగస్టు 27 ( డెల్టా దర్బార్) జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కాలంలో డిస్కంల అప్పులు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదని అన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు.

**డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా..**

డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పులు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కానీ నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34,954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసీపీ ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని.. సవాళ్లు మనకు కొత్తేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన, మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితిల్లో కూడా ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## ఐదేళ్ల పాటు జగన్, భారతి, అవినాష్‌రెడ్డి ఇబ్బంది పెట్టారు: దస్తగిరి



కడప: ఐదేళ్ల పాటు జగన్, భారతి, అవినాష్‌రెడ్డి తనను ఇబ్బంది పెట్టారని మాజీమంత్రి వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కడపలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. "భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి నన్ను ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా హయాంలో పోలీసులు కట్టు బానిసలుగా పనిచేశారు. జైల్లో అధికారులు నన్ను హింసించారు. వైకాపా నేతలకు కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్ తొత్తుగా మారారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి నన్ను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారు. వివేకా హత్య కేసులో రాజీ కావాలని డబ్బు ఆశ చూపారు. చైతన్యరెడ్డి మాట వినకపోవడంతో జైల్లో నన్ను హింసించారు. నేను జైల్లో ఉన్న సమయంలో సీసీ ఫుటేజీని తొలగించారు. నాటి ఘటనలపై విచారణ చేయాలని ఎస్పీ, సీబీఐని కోరుతున్నా. తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడాల్సిందే" అని దస్తగిరి అన్నారు.

## వైసీపీకి దూరంగా ఉంటున్నా : బాలినేని



అమరావతి: ఎవరూ ఊహించని రీతిలో వైసీపీ ఓటమి పాలుకావడం ఇప్పుడు ఆ పార్టీ నేతలకు పెద్ద సంకటంగా మారింది. ఎన్నికల్లో ఓడిపోవడంతో చాలామంది నేతలు పార్టీ మారేందుకు రెడీ అవుతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు వైసీపీకి రాజీనామా చేశారు. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని ,అలీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇదే సమయంలో వైసీపీ కీలక నేత మాజీ మంత్రి, బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీని వీడనున్నారనే ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. బాలినేని జనసేనలో చేరే అవకాశం ఉన్నట్లుగా జిల్లాలో ప్రచారం జరుగుతుంది. తాజాగా దీనిపై బాలినేని స్పందించారు. ఆయన వైసీపీ అధిష్టానంపై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికలు ముగిసిన దగ్గర నుంచి తాను వైసీపీకి దూరంగా ఉంటున్నానని చెప్పి సంచలనం సృష్టించారు. ఈవీఎంలపై తాను చేస్తోన్న పోరాటానికి పార్టీ నుంచి ఎటువంటి మద్దతు రావడం లేదని ఆయన వాపోయారు. పైగా దీని గురించి పార్టీకి చెబుతామంటే కనీసం నా మాట వినే పరిస్థితుల్లో అధిష్టానం లేదని బాలినేని చెప్పుకొచ్చారు. పైగా తాను జనసేనలోకి వెళ్తున్నానని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని బాలినేని చెప్పుకొచ్చారు. బహుశ జనసేనలోకి వెళ్లకుండా ఉండేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారని అనుకుంటున్నానని బాలినేని తెలిపారు. పార్టీ నన్ను పట్టించుకోకపోయిన ప్రజలు నా వెంట ఉన్నారని , నా పోరాటం ఆగదని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు పలు పోలింగ్ బూత్‌లలో రీ-కౌంటింగ్ నిర్వహించాలని బాలినేని శ్రీనివాసరెడ్డి కోర్టుకెక్కారు. వీవీప్యాట్లను పరిశీలించి స్లిప్పులను లెక్కించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు తీర్పుకు భిన్నంగా ఈసీ వ్యవహరించింది. వీవీప్యాట్లను పరిశీలించి స్లిప్పులను లెక్కించకుండా మాక్ పోలింగ్ నిర్వహించేందుకు వీలుగా 16 జులై 2024న ఈసీ టెక్నికల్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను ఈసీ జారీ చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన బాలినేని తరపు న్యాయవాది .. ఈసీ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. దీనికి సంబంధించి తుది తీర్పు వెలువడాల్సి ఉంది.

## కూటమి గెలుపుపై డౌట్స్-ఈసీ తలుపుతట్టిన వైసీపీ !



అమరావతి: ఏపీలో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి సాధించిన విజయం వైసీపీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీల అభ్యర్థులు సాధించిన మెజార్టీలు, సాధించిన స్థానాలు చూస్తుంటే ఏదో జరిగిందన్న అనుమానాలు వైసీపీలో నెలకొన్నాయి. అదే సమయంలో వైసీపీకి కేవలం 11 స్దానాలు మాత్రమే రావడంతో ఈ అనుమానాలకు బలం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇవాళ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ కు వైసీపీ ఫిర్యాదు చేసింది. సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్‌ను కలిసిన వైసీపీ నేతలు ఈ మేరకు ఎన్నికల ఫలితాలపై తమకు అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఎన్నికల ఫలితాలపై తమ అనుమానాలు రోజు రోజుకూ బలపడుతున్నాయని వారు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. పోలింగ్ రోజు గణాంకాలకు కౌంటింగ్ రోజు గణాంకాలకు తేడా ఎందుకో ఈసీ స్పష్టత ఇవ్వాలన్నారు. (మిగతా 4వ పేజీలో)

# ఎడిటోరియల్

## ఎట్టకేలకు ఒక కదలిక

రథం కదులుతోంది. ఎప్పుడో జరగాల్సిన పనిలో ఇప్పటికైనా అడుగులు ముందుకు పడుతున్నాయి. దేశంలో జనాభా లెక్కల పని ఎట్టకేలకు మరికొద్ది రోజుల్లోనే సెప్టెంబర్‌లో ఆరంభ మవుతోంది.ఆ మేరకు ఇటీవల వెలువడ్డ సమాచారం పెద్ద ఊరట. ప్రతి పదేళ్ళకు ఒకసారి జరగాల్సిన ఈ జనగణన యజ్ఞం నిజానికి 2021లోనే జరగాల్సి ఉంది. కోవిడ్ సహా అనేక సాకులతో ప్రభుత్వం సాచివేత ధోరణి ప్రదర్శిస్తూ వచ్చింది.అయితే, భారత్ లాంటి వర్ధమాన దేశానికి జనగణన మినహా ప్రత్యామ్నాయ మార్గాలలో ఆ స్థాయి సమాచారం అందుబాటులో లేదు. ఉన్నా అది అంత నమ్మదగినదీ కాదు. అందుకే జనాభా పరంగా, సామాజిక – ఆర్థికపరంగా దేశ సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించడానికి కొన్ని దశాబ్దాలుగా జనగణన అత్యంత కీలకమైనది.అలాంటి జనగణన ప్రక్రియ ఇప్పుడు మళ్ళీ పట్టాలెక్కుతోంది. వచ్చే నెల (సెప్టెంబర్)లో ఆరంభ మయ్యే ఈ ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు ఏణ్ణర్ధ కాలం పడుతుందని ప్రభుత్వం మాట.జనగణన అనేది పలువురు పొరబడుతున్నట్టు కేవలం గణాంకాల సేకరణ కాదు. అది సుపరి పాలనకు మూలస్తంభం. దేశం ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక సవాళ్ళకు పరిష్కారాలు కనుగొనేందుకు మార్గదర్శి. పట్టణీకరణ, ప్రాథమిక వసతుల అభివృద్ధి మొదలు సాంఘిక సంక్షేమం, ఆర్థిక ప్రణాళిక వరకు ప్రతి అంశం పైనా సరైన విధాన నిర్ణయాలకు ఈ సమాచారమే కీలకం.నిజానికి, జనాభా లెక్కల సేకరణలో కేంద్ర సర్కార్ చేసిన సుదీర్ఘ జాప్యం చాలాకాలంగా విమర్శలకు గురవుతోంది. ప్రైవేట్‌వారే కాదు... సర్కారీ ఆర్థిక నిపుణులు సైతం విమర్శకుల్లో ఉండడం గమనార్హం. పాత జనాభా లెక్కల ఆధారంగానే ఇప్పటికీ ఆరోగ్యం, ఆర్థిక అంశాలు, చివరకు ద్రవ్యోల్బణం రేటు, ఉపాధి లెక్కల లాంటివన్నీ గణిస్తూ ఉండడం వల్ల కచ్చితత్వం లోపిస్తోంది. డేటా లోపంతో కనీసం 15 కీలక అంశాలపై దుష్ప్రభావం పడింది. అదే ఈ నిపుణులందరి బాధ.పుష్కర కాలం క్రితపు లెక్కలపై ఆధారపడే సరికి అంతా లోపభూయిష్టమైంది. దాదాపు 10 కోట్ల మంది పౌర సరఫరా వ్యవస్థకు వెలుపలే ఆహారభద్రత లేకుండా మిగిలిపోయారు. ఇళ్ళు, శ్రామికుల సంఖ్య ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం కేటాయించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులపైనా దెబ్బ పడింది. చివరకు నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్ వారి సర్వేల నాణ్యత కూడా దెబ్బతింది.అంతెందుకు... జనాభాలో చైనాను భారత్ దాటేసి, ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా అవతరించినట్టు ఐరాస నివేదిక గత ఏడాది ప్రకటించింది. దాన్ని ఖరారు చేయడానికో, కాదనడానికో, ఆ జనాభా లెక్కకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టడానికో కూడా మన వద్ద నిర్దుష్టమైన గణాంకాలు లేని పరిస్థితి. అలాంటి లోపాలన్నీ సరిదిద్దుకోవడానికి ఇప్పుడిది సదవకాశం. అదే సమయంలో జనగణనలో భాగంగా మన జనాభా తాలూకు కులగణన కూడా చేయడం అత్యవసరం. దేశంలోని ప్రధాన పార్టీలన్నీ కోరుతున్నది అదే.తద్వారా జనసంఖ్యలో ఏ సామాజిక వర్గం వంతు ఎంత, ఏయే వర్గాల స్థితిగతులు ఏమిటి, ఏ వర్గాలు ఎంతగా వెనకబడి ఉన్నాయి తదితర భోగట్టా తేటతెల్లమవుతుంది. కులాలు, ఉపకులాలతో పాటు వర్తమానంలో కనుమరుగైపోతున్న ఆశ్రిత కులాల లెక్కలూ వెలికివస్తాయి. వెనుకబడిన వర్గాలకు చేయూతనిచ్చేలా పాలకులు పాలసీలు చేయడానికీ వీలవుతుంది. ప్రణాళిక, పాలన, చట్టాల రూపకల్పన సహా అనేక ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షకూ, నిర్వహణకూ ఈ సమాచారమంతా ఉపకరిస్తుంది.తాజా జనగణన రాజకీయంగానూ ప్రధానమే. దేశంలోని అన్ని స్థాయుల చట్టసభలలో నియో జక వర్గాల పునర్విభజన, రిజర్వేషన్‌కు ఈ కొత్త లెక్కలే ఆధారమవుతాయి. అంటే, అసెంబ్లీ, పార్ల మెంట్ స్థానాల సంఖ్య మారిపోనుంది. ఈ లెక్కన దక్షిణాదితో పోలిస్తే జనాభా నియంత్రణ అంతగా లేని ఉత్తరాదిలో మరిన్ని చట్టసభా స్థానాలు వస్తాయి. ఫలితంగా అధికార సమీకరణాలూ మారి పోతాయి.ఇంతటి ముఖ్యమైనది కాబట్టే... ఇలాంటి అధికారిక గణాంక వ్యవస్థను ప్రభుత్వ, రాజ కీయ జోక్యాలకు వీలైనంత దూరంగా ఉంచడం శ్రేయస్కరం. మారిన కాలానికి అనుగుణంగా కొత్త జనగణన రూపురేఖలూ మారుతున్నాయట. ప్రధానంగా డిజిటల్ పద్ధతిలో, అదీ స్వీయ నమోదు పద్ధతిలో జనగణన సాగనుంది. గతంలో స్త్రీ, పురుషుల వివరాలనే దఖలు పరిస్తే, ఇప్పుడు తొలి సారిగా ట్రాన్స్‌జెండర్ల వివరాలనూ ప్రత్యేకంగా నమోదు చేయనున్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీలే కాక 'ఇతర వెనుకబడిన వర్గాలు' అంటూ వివరాలు విడిగా నింపనున్నారట.ఏమైతేనేం, ఇన్నేళ్ళ తరువాతైనా జనాభా లెక్కల ప్రక్రియను మళ్ళీ చేపట్టడం హర్షణీయం. అతి ముఖ్యమైన బృహత్ యజ్ఞాన్ని ఇక నుంచైనా ఎప్పటికప్పుడు నిర్ణీత సమయానికే నిర్వహించడం అత్యవసరం. తద్వారానే కచ్చితమైన డేటా దేశంలో పాలనా యంత్రాంగానికి అందుబాటులోకి వస్తుంది. 2026 మార్చి కల్లా ఈ జనగణన ఫలితాలను సమర్పించేందుకు కేంద్ర శాఖలు ఇప్పటికే నిర్ణీత కాలవ్యవధి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. దీంతో, 2011 నుంచి అప్పటి దాకా... అంటే 15 ఏళ్ళ కాలవ్యవధిలోని సమాచారం చేతిలోకి వస్తుంది.అయితే, ఈసారి జరిగిన జాప్యం నుంచి పాఠాలు నేర్చుకోవాలి. దేశం ముందుకు సాగడానికి దాని సమూహ స్వరూప స్వభావాలు దానికైనా తెలిసి ఉండడం ముఖ్యం. అలాంటి సమాచార సేకరణ, వినియోగంలో అంతరాయాలు రాకుండా జాగ్రత్తపడాలి. ఊహించని ఆటంకాలు ఎదురైనా ఇబ్బంది పడకుండా ఉండేలా జనాభాపై సమగ్ర సమాచారం అందించే కట్టుదిట్టమైన వ్యవస్థలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి ప్రయత్నాలు జరగడానికి ఇదే తరుణం.

# మరుగుదొడ్ల ఫోటోల బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తొలగించాలి



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 27 : ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి తొలగించాలని యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, షేక్ జాబీర్ డిమాండ్ చేశారు. ఈరోజు సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి గారికి ఆయన చాంబర్లో కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంపై పోరాటాలు చేసాము, పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చినది. కాని ఈ ఫోటోలు ఎస్.ఎం.సి. చైర్మన్, సభ్యులు, గ్రామ సచివాలయ అసిస్టెంట్ల చేత తీయించాలని చెప్పారు. అలాగే ప్రతిరోజు సాయంత్రం 3 గం?ల నుండి 3.30 మధ్య పది అంశాలతో కూడిన గూగూల్ ఫామ్ పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలని చెప్పారు. ఎస్.ఎం.సి. సభ్యులు, సచివాలయ అసిస్టెంట్ ఫోటోలు తీయకపోతే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పారు. మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత తగ్గిందని భావిస్తున్న తరుణంలో మరింత భారాన్ని మోపుతూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని యుటియఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కావున మరుగుదొడ్ల ఫోటోలకు సంబంధించి ఏరకమైన పనులు ఉపాధ్యాయులకు అప్పజెప్పరాదని, తక్షణం మరుగుదొడ్ల ఫోటోల పని రద్దు చేయాలని కోరుచున్నాము. అలాగే అన్ని రకాల బోధనేతర పనులను ఉపాధ్యాయుల నుండి తొలగించి, బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాఫీజుల్లా, నాయకులు రాజబాబు, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు

# పాము కాటేసి మహిళ పరిస్థితి ఆందోళనకరం



రాయల్ జర్నలిజం ఆగస్టు 27 (మొలకలచెరువు): పాము కాటేసి మహిళ పరిస్థితి ఆందోళనకరంగా మారిన సంఘటన మంగళవారం ములకలచెరువు మండలంలో జరిగింది.. బాధితురాలు కుటుంబీకుల కథనం మేరకు.. మండలంలోని ఎర్రబెల్లికు చెందిన రైతు రవి శేఖర్ రెడ్డి ఊరికి సమీపంలోని తన వ్యవసాయ బోరు వద్ద దుక్కి దునడానికి ట్రాక్టర్ తీసుకుని వెళ్ళాడు. పొలంలో దుక్కి దున్నుతున్న భర్తకు మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లిన లలితమ్మ(46) భర్తకు భోజనం పెట్టి పక్కనే కూర్చుని చేయి వెనక్కి సాచడంతో చెత్తలో ఉన్న ఓ పాము చేతిపై కరసింది. అస్వస్థతకు గురైన భార్యను భర్త వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటుంది.

# హార్సిలీ హిల్స్ అక్రమ కట్టడాలపై స్పందించిన కలెక్టర్



(హార్సిలీహిల్స్ )రాయల్ జర్నలిజం,ఆగస్టు 27 :–ప్రముఖ పర్యాటక కేంద్రము హార్సిలీహిల్స్ లో ప్రభుత్వా నిబంధనాలకు విరుద్ధంగా గత కొన్ని సంవత్సరాలుగా భూ కబ్జాలు,అక్రమ కట్టడాలను చేపట్టిన అక్రమార్కులకు కొరడా జలుపిస్తామని కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ శ్రీధర్ చామకురి మాట్లాడుతూ హార్సిలీహిల్స్ లో కేవలం 105 ఎకరాలు మాత్రమే భూభాగం ఉందని అందులో మొత్తం అభివృద్ధి చేసే విధంగానే వ్యవహరిస్తామని ఎవరైనా సరే అక్రమ అక్రమాలకు పాల్పడితే పాల్పడినట్టు తెలిసిన ఉపేక్షించబోమని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కొద్ది రోజుల్లో సమగ్ర విచారణ జరిపి అక్రమ కట్టడాలపై కబ్జాదారులపై తగు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూములను అందులోనూ హార్సిలీహిల్స్ లో ఎలాంటి అక్రమాలకు తావు లేదని కలెక్టర్ హెచ్చరించారు.

# మదనపల్లి లోని రాజీవ్ రైతు బజార్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



రాయల్ జర్నలిజం (మదనపల్లి,) ఆగస్టు 27: మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లిలోని రాజీవ్ రైతుబజార్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ రైతు బజార్ కు సంబంధించిన వివిధ అంశాలను మార్కెటింగ్ శాఖ ఏడిని అడిగి తెలుసుకున్నారు. రైతు బజారుకు రావాలనుకునే వినియోగదారులు సరైన దారి లేకపోవడంతో ఇబ్బందులను పడుతున్నారని సంయుక్త కలెక్టర్ కు ఏడి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ. మునిసిపల్ కమిషనర్ మరియు ఏడి మార్కెటింగ్ రైతు బజార్ లో విక్రయించే పూలు పళ్ళు మరియు ఇతర వ్యాపారస్తులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతు బజారుకు వెళ్లే దారిని పునరుద్ధరించడానికి 25వేల రూపాయల వరకు తాను ఇవ్వగలుగుతానని అంతకంటే ఎక్కువైతే వివిధ మార్గాల ద్వారా బడ్జెట్ను సమకూర్చి పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, మదనపల్లి తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మరియు జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జరగబోయే మంత్రివర్గంలో వసతి గృహాలపై చర్చ జరపాలి



**మంత్రివర్గంలో వసతి గృహాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి**

**వసతి గృహాల అభివృద్ధి బడ్జెట్ పై చర్చించకపోతే సెప్టెంబర్ 3వ తేదీ చలో విజయవాడకి పిలుపునిస్తాం**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానాల శివారెడ్డి**

రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 27 : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 26 జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్ల వద్ద హాస్టల్ విద్యార్థులతో రిలే నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఉన్న కలెక్టరేట్ వద్ద హాస్టల్ విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈనెల 28వ తారీఖున జరగబోయే మంత్రివర్గ సమావేశంలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై వసతి గృహాలకు శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా వసతి గృహాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. అలాగే గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వసతి గృహాల సందర్శన కార్యక్రమం నిర్వహించి అక్కడ ఉన్నటువంటి సమస్యలన్నీ తెలుసుకొని ఆ సమస్యలన్నీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల కేజీబీవీ జిల్లా అధికారులకు జాబితా తయారు చేసి ఇచ్చి దాదాపుగా నెల రోజులు గడుస్తున్నా కూడా వసతి గృహాల్లో ఉన్నటువంటి విద్యార్థులను దృష్టిలో పెట్టుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ ఉండడం సరికాదని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వసతి గృహాలకు పెండింగ్లో ఉన్న మెస్ ,కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయాలని, ప్రస్తుత మార్కెట్ రేట్లను దృష్టిలో పెట్టుకొని మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిదంగా కొనసాగించి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులను ఆదుకొని ప్రోత్సహించాలని , కేజీబీవీ, గురుకుల, మోడల్ లో సీట్ల సంఖ్య పెంచాలని అన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్లో ఐదు రూపాయలకు భోజనం పెడుతున్నామని పేదలకు భోజనం అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్ బాలు పలుకుతుందని దేశ భవిష్యత్తును రూపుదిద్దే హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు ఏం పాపం చేశారని అన్నా క్యాంటీన్లకు కేటాయించిన ప్రత్యేక బడ్జెట్ వసతి గృహాలకు ఎందుకు కేటాయించారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా వేం సూటిగా అడుగుతున్నామని అన్నారు. ఎస్సీ వసతి గృహంలో దాదాపుగా ఒక్కొక్క వసతి గృహంలో 100కు పైబడి విద్యార్థులు ఉంటే అందులో వంట చేయడానికి కేవలం ఒక్క వంట మనిషిని మాత్రమే కేటాయించి విద్యార్థులకు రుచికర భోజనానికి దూరం చేస్తున్నారని కనీసం కమాటి కూడా రాష్ట్రవ్యాప్తంగా లేరని దీనివల్ల వసతి గృహాల వార్డెన్లు వారి చేతి నుంచి జీతాలించుకుంటూ విద్యార్థులకు భోజనం చేసి పెడుతున్నారనీ ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యత వహించకుండా సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులను సంఖ్యను బట్టి వంట మనుషులను కమాటీలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనిఅన్నారు. ఈనెల 28వ తారీఖున జరగబోయే మంత్రివర్గంలో పై అంశాల పైన చర్చించకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా సెప్టెంబర్ మూడవ తారీఖున చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిర్వహించిన రిలే నిరసన దీక్షలో వేదిక నుంచి ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ప్రశాంత్, బాలసుబ్రమణ్యం, వినయ్, పట్టణ నాయకులు కార్తీక్, వాసు, హాస్టల్ విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హార్సిలీ హిల్స్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు

**-ప్రముఖ ఒబెరాయ్ సంస్థ రూ.200 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు**

**-అడ్వంచర్ టూరిజం, ట్రెకింగ్ అన్నిటికి హార్సిలీ హిల్స్ అనుకూలం**

**-జిల్లాలో సర్క్యూట్ టూరిజం ఏర్పాటుకు గల అవకాశాలపై దృష్టి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



బి కొత్తకోట (హార్సిలీ హిల్స్),రాయల్ జర్నలిజం:– రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. హార్సిలీ హిల్స్ లో పర్యాటకరంగ అభివృద్ధి నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం అధికారులతో కలిసి కలెక్టర్ హార్సిలీ హిల్స్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా హార్సిలీ హిల్స్ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్ లో అడ్వంచర్ టూరిజం, ట్రెకింగ్, క్లాంపింగ్ అన్నిటికి అనుకూలంగా ఉంది. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులు ఈరోజు ఇక్కడికి విచ్చేశారు.ఇక్కడ అన్ని రకాల వసతులు వారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ, సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తపరిచారు.ఒబెరాయ్ సంస్థ బోర్డు సమావేశంలో చర్చించి రాబోయే రెండు నెలల్లో ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలనే ఆలోచనను వ్యక్తం చేశారు. ఇందుకు జిల్లా యంత్రాంగం దగ్గర ఉండి అన్ని రకాలుగా వారికి పూర్తి సహకారం అందిస్తుంది.దాదాపు రూ.200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారు ప్రణాళికలు వేసుకొని ముందుకు వస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.మన ప్రాంతం హార్సిలీ హిల్స్ లో చక్కగా పర్యాటకం అభివృద్ధి చెందడానికి, అలాగే అనుబంధ రంగాల ఆదాయం వృద్ధి, ఉపాధి పెరగడానికి ఇక్కడ ఎంతో ఉపయోగంగా ఉంటుంది.మనకు హార్సిలీ హిల్స్ తో పాటు ఒక సర్క్యూట్ టూరిజం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. గుర్రంకొండ కోట,వెలిగల్లు రిజర్వాయర్,రాజంపేట తాళ్లపాక అన్నమాచార్య లను కలుపుతూ అటు తిరుపతి ఇటు బెంగళూరు ఇటుపక్క కడపను కలుపుతూ ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసుకొని... పర్యాటకం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా సూచనలు చేసి ఈ ఒబెరాయ్ గ్రూపు ద్వారా త్వరగా ఇక్కడ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే నేడు ఉన్నత అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఒబెరాయ్ సంస్థ దశలవారీగా 200 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హెలిపాడ్ సర్వీస్ పెట్టేందుకు గల అవకాశాలను కూడా వారు పరిశీలిస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తపరిచారు. తిరుపతి, బెంగళూరుకు వచ్చిన వివిఐపీలు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందనేది వారి ఆలోచన. ఇక్కడ ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంలో వారి సంస్థ ఆర్కిటెక్ట్ కూడా హార్సి హిల్స్ కు వచ్చి పరిశీలించి వెళ్ళారు. నీటి సమస్యను అధిగమించేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, టూరిజం ఆర్డీ, ఒబెరాయ్ ప్రతినిధులు శంకర్, వినోద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుందేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటాం



రాయల్ జర్నలిజం(బాపట్ల,) ఆగస్టు 27: కుందేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మంగళవారం బాపట్ల మండలం కావూరివారి పాలెం వద్ద కుందేరు వాగుపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పరిశీలించారు. అనంతరం రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీని పరిశీలించారు. అక్కడ నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యల సరుకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కావూరివారిపాలెం ప్రజలకు అవసరమైన బ్రిడ్జి నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. 118 సర్వేనెంబర్ లోని భూమి లో బ్రిడ్జి ఉండడం పై ఆరా తీశారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించి అదే ప్రాంతంలో నూతనంగా బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రూ. ఐదు కోట్ల నిధులతో ప్రాథమికంగా అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఆర్ అండ్ బి ఆధీనంలో బ్రిడ్జి నిర్మించాల్సి ఉందన్నారు. కుందేరు వాగు ఆక్రమణలకు గురి కావడం, వాగు భూమిలోనే కొందరు వ్యక్తులు పంటలు సాగు చేయడంపై కలెక్టర్ ఆరా తీశారు. వాగు పరివాహక ప్రాంతం ఆక్రమణలకు గురిగాకుండా సర్వే చేసి సరిహద్దు రాళ్లు వేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఆయన వెంట ఆర్డీవో జి రవీందర్, జలవనరుల శాఖ ఈఈ మురళికృష్ణ, డిఇ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## అమర సైనికులు రజ్జు భాషా కుటుంబానికి రూ 50,000 ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం(బాపట్ల,) ఆగస్టు 27:ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో అకాల మరణం చెందిన బాపట్ల పట్టణానికి చెందిన అమర సైనికులు రజ్జు భాషా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రజ్జు భాషా చిన్ననాటి స్నేహితుడు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు కొలసాని వేణు, సైన్యంలో గల తన మిత్ర బృందంతో కలిసి రూ 50,000/- ఆర్థిక సహాయం అందించడం చాలా గొప్ప విషయమని, పెద్ద మనసుతో సహాయం చేసిన ప్రతి వ్యక్తికి బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం తరఫున అభినందనలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు. హౌఈ సందర్భంగా అమర జవాన్ రజ్జు భాషా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మానవత్వంతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూ తమ కుటుంబానికి ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని హౌఅందించిన మాజీ సైనికుడు కొలసాని వేణు,వారి మిత్ర బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తూ కన్నీళ్లపర్యంతం అయ్యారు. రజ్జు బాషా కుటుంబ సభ్యులకు ఎలాంటి అవసరమున్న వేణు తో పాటు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ మాజీ సైనికులు కోలసానీ వెంకటరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద పాల్గొన్నారు.

## రాయచోటిలో బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 27: రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు సమీపంలో ఉన్న సరస్వతి నగర్ లో మైనర్ బాలికకు బాల్య వివాహం చేస్తున్నారని సమాచారం రావడంతో ఈ దినం పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు వెళ్లి అడ్డుకున్నారు. రాయచోటి అర్బన్ సీఐ పి.చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని గాలివీడు రోడ్డులోని సరస్వతి నగర్ లో ముగ్గు జమ్మయ్య, లక్ష్మీ దంపతుల కుమార్తెకు వివాహం చేస్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో ఎస్ఐ నరసింహారెడ్డి తన సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులతో కలిసి అక్కడికి చేరుకుని బుధవారం రోజున కడపకు చెందిన ఆంజనేయులు మరియు మాతమ్మ ల కుమారుడు బ్రహ్మయ్య తో వివాహం జరగాల్సి ఉండగా బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం ఎస్ఐ నరసింహారెడ్డి కుమార్తె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మాయికి 18ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. ఇరువురి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వీరిని రాయచోటి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బాలికను ఐసీడీఎస్ వారి ద్వారా వన్ స్టాప్ సెంటర్ లో అప్పగించినట్లు రాయచోటి అర్బన్ సీఐ పి.చంద్రశేఖర్ తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జావా ప్రోగ్రామింగ్ అంశంపై రెండు రోజుల వర్క్ షాపు నిర్వహణ



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 27 : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ మరియు కెరియర్ డెవలప్మెంట్ లో జావా ప్రాముఖ్యత అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ సి. వి.కృష్ణవేణి హాజరయ్యారు .హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అంశంపై పట్టు సాధించిన వారికి సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు . జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ మెమొరీ మేనేజ్మెంట్, హై సెక్యూరిటీ, మల్టీ త్రెడ్డింగ్ ఒంటి ప్రత్యేకతల వలన వెబ్ అప్లికేషన్స్, ఎంటర్ప్రైజెస్ అప్లికేషన్స్ మరియు ఎంబెడెడ్ అప్లికేషన్స్ వంటి రంగాలలో ఈ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ పాత్ర కీలకం అని తెలియజేశారు .శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం .సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సు చదువుతున్న సమయంలోనే ఉద్యోగావకాశాలను అందుకోవడానికి ఇలాంటి వర్క్షాపులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. డేటా అనాలసిస్, టాస్క్ ఆటోమేషన్, డేటా విజువలైజేషన్, పై చార్ట్స్ వంటి డిజిటల్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వ0ద శాతం ఉద్యోగ అవకాశాలకు మౌలిక వసతులను కల్పిస్తున్నామని అర్థమెటిక్, రీజనింగ్ ,మరియు కమ్యూనికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు .హాజరైన విద్యార్థిని విద్యార్థులు జావా ప్రోగ్రామింగ్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సుభహాన్ ,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి నాయకులను పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం (రామాపురం) ఆగస్టు 27: రామాపురం మండలం హసనాపురం గ్రామంలోని వైఎస్ఆర్ సిపి నాయకులు చలమా రెడ్డి, ఆంజనేయ రెడ్డి, వసంత రామిరెడ్డి లను మంగళవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో పలు అంశాలపై ఆయన చర్చించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడి నిధి డబ్బుల అందక ఇబ్బందులు పడుతున్నారని, ఏ పథకాలు అందక,ఏవిధమైన మేలు జరగక ప్రజలు,రైతులు ఆర్థిక కష్టాలు పడుతున్నారని శ్రీకాంత్ రెడ్డి ఎదుట ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, సర్పంచ్ వెంకట రెడ్డి,నాగేంద్ర రెడ్డి,కొవ్వూరి అంజనేయులు రెడ్డి,గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,పప్పిరెడ్డి గంగిరెడ్డి,మాజీ కో ఆప్షన్ హజీమ్ బాష, వంగిమల్ల పర్వత రెడ్డి,సుధాకర్, చంద్ర,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాకొద్దు దాసిరిపల్లె జయచంద్రారెడ్డిని తొలగించి తీరాల్సిందే

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి తంబళ్లపల్లి ముఖ్య నాయకుల వినతి
- దాసిరిపల్లి విధానాలతో పార్టీకి తీవ్రనష్టమని ఆవేదన



(కురబలకోట) ఆగస్టు 27 రాయల్ జర్నలిజం:-అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డిని ఇంచార్జ్గా వెంటనే తొలగించాలంటూ తంబళ్లపల్లి నియోజకవర్గం ఆరు మండలాల అధ్యక్షులతోపాటు ముఖ్య నేతలు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలకి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో ఎన్నికల్లో పార్టీ అధినాయకత్వం జయచంద్రా రెడ్డికి టికెట్ కేటాయించిందని,ఆయన చురుకుగా పని చేయనప్పటికీ నియోజకవర్గంలోని పార్టీ గెలుపు కోసం నాయకులు శక్తి వంచన లేకుండా పనిచేశారని,తృటిలో పార్టీ ఓటమి చెందిందని,ఆ తర్వాతనైనా జయచంద్రా రెడ్డి తన తీరు మార్చుకోలేదని అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లామన్నారు.జయ చంద్రారెడ్డి తీరుతో పార్టీ నాయకులు,కార్యకర్తలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.నాయకులు,కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడుతున్న ఆయనకు నిమ్మకు నీరెత్తినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఇటువంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదన్నారు.ఆయన విధానాల పట్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నాయకులు,కార్యకర్తలు సతమతమైపోయారన్నారు.ఇప్పటికైనా మా మొరను పార్టీ ఆలకించి జయచంద్ర రెడ్డిని సత్వరమే తొలగించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశామన్నారు.దీనిపై వారు సానుకూలంగా స్పందించారని పార్టీకి నాయకులు,కార్యకర్తలు ముఖ్యమన్నారు.దీనిపై పార్టీ ఆలోచించి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.నాయకులు,కార్యకర్తలకు భరోసానివ్వని ఇన్చార్జిలను ఉపేక్షించమని ఆయన స్పష్టం చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరు మండాలల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,పాలగిరి సిద్ధ,నారాయణస్వామి రెడ్డి,ఆనంద రెడ్డి టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ,ఏఎంసీ చైర్మన్,క్లస్టర్ ఇంచార్జ్ పి.శ్రీనాథ్ రెడ్డి,తాలుకా పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ కుడుం శ్రీనివాసులు,కనకంటి ప్రసాద్,వై.జి.రమణ,మాజీ ఎంపీపీ భూమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప,యూనిట్ ఇన్చార్జి రమణమూర్తి,రాజంపేట తెలుగు యువత అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,చెన్నకృష్ణ,ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్పంచ్ నటరాజ్ నాయక్,సర్పంచ్ డి.ఆర్.వెంకటరమణా రెడ్డి,సర్పంచ్ సురేంద్ర,మండల కార్యదర్శులు శివానంద,వెంకటస్వామి,దేవరింటి కుమార్,సుకుమార్ తెలుగు రైతు అధ్యక్షుడు సుధాకర్ నాయుడు,ఇతర అనుబంధ నాయకులు తంబళ్లపల్లి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత

### మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత



రాయల్ జర్నలిజం ఆగస్టు 27( ములకలచెరువు): తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది గత ఏడాది జిల్లాలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర అన్నమయ్య జిల్లా నుంచి శ్రీసత్యసాయి జిల్లాలోకి ప్రవేశించిన సమయంలో వైకాపా ఎంపీపీ, ఎంపీటీసీలు దుర్భాషలాడిన సభ్యులు క్షమాపణ చెప్పాలని కూటమి నాయకులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఉదయం 7గంటల నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నారు. మంగళవారం సమావేశం నిర్వహిస్తున్నట్లు సభ్యులకు సమాచారం అందించారు. మండల మీట్ నిర్వహించితీరాలని వైకాపా ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికతో ఉదయం 9గంటలకే ఎంపీపీతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అధికారులు చేరుకోగా ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. తెదేపా నాయకులు ఎంపీపీ, ఎంపీటీసీలు గోబ్యాక్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు భారీ ఎత్తున ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఒక సీఐలు, 2 మంది ఎస్ఐలతో భారీ బందోబస్తు నిర్వహించారు. దీంతో ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడంతో మండల సర్వసభ సమావేశం వాయిదా వేసినట్లు ప్రకటించి నోటీసును కార్యాలయానికి అంటించారు. దీంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద నెలకొన్న ఉద్రిక్తతకు తెర విడిచింది.



## దర్శి పెద్ద మస్తాన్ నగర్‌లో కృష్ణాష్టమి వేడుకలు

రాయల్ జర్నలిజం(బాపట్ల,) ఆగస్టు 27: కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం బాపట్ల పట్టణంలోని దర్శి పెద్ద మస్తాన్ నగర్ నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద కృష్ణాష్టమి వేడుకలలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్,మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పాల్గొనిఅంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి.అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అనతర్పణ కార్యక్రమంలోహౌవడ్లమూడి వెంకటేశ్వర్లు,హౌ మందపాటి ఆంద్రేయ, ఇనగంటి గాంధీ,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు తోట నారాయణ, ధనుంజయ, శ్రీకృష్ణ సర్వజన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్ నాయుడు రెడ్డి కుమారి వివాహానికి

### హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు



(రామసముద్రం) ఆగస్టు27 రాయల్ జర్నలిజం: రామ సముద్రం మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీ మనేవారిపల్లి గ్రామం వాసుల సర్పంచ్ దవనమ్మ రెడ్డప్ప నాయుడు కుమారుడు అయిన హరి ప్రసాద్ నాయుడు రెడ్డి కుమారి వివాహం మినికి గోకుల్ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది.నూతన వధూవరులను మదనపల్లి వైసిపి ఇంచార్జ్ నిసార్ అహ్మద్ ఆశీర్వదించారు.ఆయనతోపాటు సర్పంచ్ రెడ్డప్ప దవణమ్మ దంపతులు జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,నాయకులు జయరాం రెడ్డి, సుబ్రమణ్యప్ప, సిరాజ్ భాష,బుడ్డారెడ్డి, సుబ్రహ్మణ్యం, రమణారెడ్డి,మొదలగుండ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## స్కూటర్ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు



రాయల్ జర్నలిజం ఆగస్టు 27 (ములకలచెరువు) : స్కూటర్ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం సాయంత్రం ములకలచెరువు మండలంలో జరిగింది. ఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేపురుకోట పంచాయతీ, రాజు గారి పల్లెకు చెందిన వరప్రసాద్ బంధువులకు పెళ్లి పత్రికలు పంచడానికి అదే పంచాయతీలోని అడవి చెరువు వద్దకు వెళ్ళాడు. బస్సు కోసం రోడ్డు పక్కన నిలబడి ఉండగా, వస్కోట వేగంగా వచ్చిన ఓ స్కూటర్ ఢీకొని వెళ్లిపోయింది.తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు

## నియోజకవర్గంలో శాశ్విత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



రాయల్ జర్నలిజం రాయచోటి, ఆగస్టు 27: రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాలివీడు మండలం, ఆరవీడు గ్రామం, చిన్నమండెం మండలం, కలిబండ గ్రామాలలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన బోర్లు వేయడం జరిగిందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ఇప్పటివరకు దాదాపు 40 బోర్లు వేయడం జరిగిందన్నారు. గతంలో రాయచోటి ప్రాంత ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో అవసరమైన చోట బోర్లు వేయడం, మరమ్మతులకు గురైన మంచినీటి పథకాలను రిపేరు చేయించడం, పైప్ లైన్ లీకేజీలు నివారించడం వంటి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో నేడు గాలివీడు, చిన్నమండెం మండలాలలో నూతన బోర్లు వేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పుష్ప సినిమాకు మించి స్మగ్లింగ్‌కు ప్లాన్.. ఏపీకి చెందిన వ్యక్తి అరెస్ట్..



అమరావతి : అడ్డదారులు తొక్కడానికి అరవై మార్గాలు. పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్గాల నిఘాకు చిక్కకుండా గంజాయి స్మగ్లర్లు పుష్ప సినిమాను బాగానే ఫాలో అవుతున్నారు కొందరు కేటుగాళ్లు. అంతేకాదు అందులో స్మగ్లింగ్ ఎలా చేస్తారో సేమ్ టు సేమ్ అలానే చేసేందుకు ఐడియాలు మామూలుగా వేయడం లేదు. అయితే సినిమాలో చూపించే విధంగా రకరకాల ఐడియాలతో స్మగ్లింగ్ చేస్తూ చివరకు పోలీసులకు దొరికిపోతుంటారు. ఇలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. తాజాగా, సంగారెడ్డి కంకోల్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్కడి నుంచి వెళుతున్న ఓ కారును ఆపిన పోలీసులు తనిఖీ చేసిన అందులో ఏమీ దొరకలేదు. ఇంతలోనే పోలీసులకు ఎక్కడో చిన్న అనుమానం కలిగింది. కారు నడుపుతున్న అతన్ని ప్రశ్నించగా పొంతలేని సమాధానం చెప్పడంతో అనుమానం బలపడింది. కారులో ఏదో వుందని అనుమానం వచ్చింది. వెంటనే కారులో కూర్చొన్న సీట్లను తీసి చూడగా అవాక్కయ్యారు. అక్కడ ప్రతి సీటు కింద ఓ బాక్స్ ఉంది. అదితీసి చూడగా లోపల రహస్య బాక్స్ ఏర్పాటు చేసుకుని అందులో నిండుగా 83.4 కిలోల గంజాయిని బయటకు తీశారు. ఏఓబి నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా క్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తితో పాటు వాహనాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ గంజాయి విలువ 33. 50 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసుల అంచనావేశారు. గంజాయి స్మగ్లింగ్ కోసం కారునే తమకు అనుకూలంగా సెట్ చేయించుకున్నట్లు తెలిపారు. సినిమా స్టైల్లో కారు సీటు కింద గంజాయి కోసం ఓ బాక్స్ తయారు చేయించి స్మగ్లింగ్ కు పాల్పడతున్నట్లు గుర్తించారు. ఎవరికి అనుమానం రాకుండా పైన సీట్లు అమర్చి గంజాయిని తరలిస్తున్నట్లు వెల్లడించారు. పక్కా సమాచారంతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు గంజాయిని కంకోల్ టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఏఓబి నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.


# సిమెంట్ స్లాబ్‌ను ఢీ కొట్టిన వందే భారత్ రైలు.. తప్పిన ప్రమాదం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు వరుస ప్రమాదాలకు గురవుతున్నాయి. అక్కడ ఆవును ఢీకొన్నది.. ఇక్కడ బర్రెను ఢీకొట్టింది.. రైళ్లపై రాళ్లు రువ్వడం వంటి వార్తలను తరచూ వింటూనే ఉన్నాం. ప్రమాదాల్లో రైలు ఇంజిన్ ముందు భాగం దెబ్బతినడం, అద్దాలు ధ్వంసం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా జోధ్‌పూర్ వెళ్లే వందే భారత్ రైలు ప్రమాదానికి గురైంది. పట్టాలపై ఉంచిన సిమెంట్ స్లాబ్ ను ఢీ కొట్టింది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 23న రాజస్థాన్ (%ఝుయిుర్ష్ఘుఅ%)లోని పాలిలో ఈ ఘటన చోటు చేసుకుంది. అహ్మదాబాద్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న రైలు పాలి జిల్లాలో సుమేర్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవాయి-బిరోలియా సెక్షన్ మధ్య పట్టాలపై ఉంచిన సిమెంట్ స్లాబ్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. ప్రమాదం కారణంగా రైలు కొంత ఆలస్యంగా గమ్య స్థానానికి చేరినట్లు నార్త్ వెస్ట్ సీపీఆర్‌వో శశికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు.



ఫల్నా ప్రాంతానికి చెందిన సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రైల్వే ట్రాక్‌పై ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి ఉపయోగించే సిమెంట్ స్లాబ్ ముక్కలు కనిపించినట్లు తెలిపారు. అహ్మదాబాద్ %-% జోధ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు నడుస్తుంది. సబర్మతి స్టేషన్ నుండి సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి రాత్రి 10.50 గంటలకు జోధ్‌పూర్ చేరుకుంటుంది.

# చంద్రబాబు సర్కార్ అదిరిపోయే ప్లాన్.. ఆపరేషన్ 100 డేస్ లక్ష్యాలు ఏంటో తెలుసా..?



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రెండున్నర నెలల క్రితం ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన, ప్రణాళికపై దృష్టి పెట్టింది. మొదటి 100 రోజుల పాలనలో గత ప్రభుత్వం కంటే భిన్నంగా చేశామని చెప్పేలా నిర్ణయాలు, కార్యాచరణ, విజయాలు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. దీంతో ఆ మేరకు లక్ష్యాలను ఏర్పరచుకుని ఆ టార్గెట్ పై దృష్టి సారించాయి అన్ని శాఖలు.. సెప్టెంబర్ 22వ తేదీకి 100 రోజుల పూర్తికానున్నాయి. ఇక కేవలం 26 రోజుల గడువు మాత్రమే ఉండడంతో వడివడిగా 100 ప్రణాళికకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రజల కోటి ఆశలతో జూన్ 12వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అసహజమైన మెజారిటీ, అసాధారణమైన ఆధిక్యత దక్కించుకున్న కూటమి తమపై ప్రజల అంచనాలను నిలబెట్టుకునేందుకు పెద్ద ఎత్తున మార్పులు చేసి చూపించాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు మొదటి రోజు నుంచే పక్కా ప్రణాళిక లిఖించుకుంది. మొదటి వంద రోజుల్లో పాలనలో మార్పు తెచ్చామన్న వైఖరిని అవలంభించాలని ఆదేశించింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఎన్నికల ప్రచారంలో పదేపదే ఎత్తి చూపిన కూటమి నేతలు 100 రోజుల్లో వాటిని సరిదిద్దడంతో పాటు సాధించిన విజయాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు వంద రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఆ గమ్యాన్ని చేరే విధంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దాంతో అన్ని శాఖలు అందుకు సన్నద్ధమై దాదాపు తమ లక్ష్యాల్ని చేరుకునే దశలో ఉన్నాయి. ఇక అందుకు గడువు కేవలం 26 రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాయి ప్రభుత్వ శాఖలు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టే ప్రాధాన్య కార్యక్రమాల ప్రతిపాదనలను వివిధ శాఖలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీల అమలుకు వివిధ శాఖల ప్రతిపాదనలుపై ప్రభుత్వం కూడా పలు సూచనలు చేసింది. ముఖ్యమంత్రిగా నాలుగవసారి బాధ్యతలు తీసుకున్నాక ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నెలలుగా నిరంతరం అన్ని శాఖలను సమీక్షించారు.. సమీక్షల సమయంలోనే ఆ 100 రోజుల ప్రతిపాదనలపై దిశానిర్దేశం చేయడంతో అధికారులు శరవేగంగా ముందుకు వెళ్తున్నారు.

**రాజధాని అమరావతి నిర్మాణం.. గంజాయి, మత్తు పదార్థాల నివారణపై ఫోకస్..**

ఈ ప్రతిపాదనలతో కీలకమైనవి ఒకసారి చూస్తే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, రాజధాని అమరావతిలో అసంపూర్తి నిర్మాణాల పూర్తికి చర్యలు, రాజధాని నిర్మాణం పై ప్రణాళికలు సిద్ధం చేయడం, ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేయించి ఎలా ముందుకు వెళ్ళాలి, ఎప్పుడు ఎక్కడనుంచి తిరిగి ప్రారంభించాలనే అంశాలను చాలా కీలకంగా తీసుకుంది ప్రభుత్వం. వీటితో పాటు వ్యవసాయ శాఖకు సంబంధించి 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాల అందజేత, విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటన, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కు యుద్ధ ప్రాతిపదికన భూమి కేటాయింపు, తల్లిదండ్రులపై భారం లేకుండా కళాశాలలకే ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లింపులు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, ఎంఎస్ఎంఈ సెక్టార్లో ఇన్సెంటివ్స్ ప్రకటనతో ఆయా శాఖల వారీగా వచ్చిన మరికొన్ని లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు వెళ్తున్నాయి అన్ని శాఖలు..

**ఉచిత ఇసుక విధానంతో పాటు ఎన్నికల హామీల అమలుపై చర్చ..**

అందుకే ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే హోంమంత్రి అనిత ఉన్న స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని వంద రోజుల్లో గంజాయి నిర్మూలనకి అనేక ప్రతిపాదనలని సిద్ధం చేసుకుని అందులో భాగంగా ముందుకు వెళ్లడం కూడా జరుగుతుంది. అలాగే అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే చెన్నై, హైదరాబాద్ ఐఐటి బృందాల చేత వాటిని పరిశీలింప చేసి వాటిపై ఒక నివేదికను కూడా తెప్పించుకున్నాయి. ప్రస్తుతానికి ప్రాథమిక నివేదిక అందినప్పటికీ ప్రభుత్వం ప్రస్తుతం ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ఒక ప్రణాళికని సిద్ధం చేసుకుంటుంది. డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించేలా అందుకు అవసరమైన జంగిల్ క్లియరెన్స్ ని ఇప్పటికే ప్రారంభం చేసి సగం పూర్తి చేసుకుంది.. అలాగే ఉచిత ఇసుకపై ఇప్పటికే ప్రభుత్వం పాలసీ ప్రకటించింది.

**కార్పొరేషన్‌ల ఏర్పాటు..**

అలాగే 100 రోజుల్లో పూర్తి చేయాలనుకున్న మరికొన్ని శాఖల ప్రతిపాదనలు చూస్తే స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో బీసీలకు 33% రిజర్వేషన్ లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపడం, కాపు భవన్ నిర్మాణాల పూర్తికి చర్యలు, నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు, క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తుల అభివృద్ధి బోర్డు, ఎక్స్ సర్వీస్మెన్ సంక్షేమ కార్పొరేషన్, తోట చంద్రయ్య, ఇతరుల హత్యలపై విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు, అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ చెల్లింపు, సర్పంచుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ల వరకు గౌరవ వేతనాల పెంపు పరిశీలన, ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు పరిశీలన, డిజిటల్ ఆరోగ్య కార్డుల కార్యక్రమం ప్రారంభం, గుండె వైద్య పరీక్షలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు, అంబేద్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, జూనియర్ లాయర్ల స్టైఫండ్ పెంపు, శాశ్వత కుల ధ్రువపత్రాలు అందజేత, భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు, 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభ లు ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం పనుల తీర్మానాలు లాంటివి ఈ 100 రోజుల ప్రణాళికలో ఉన్నాయి. వీటిలో చాలా వరకు ఇప్పటికే దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఉదాహరణకు రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలో ఇప్పటికే గ్రామ సభలు పూర్తిచేసి ఉపాధి పనుల తీర్మానం కూడా పూర్తయింది. అలాగే కార్పొరేషన్ ల ఏర్పాటు లాంటివి ప్రాసెస్ ప్రారంభమై తుది దశకు చేరుకున్నాయి. కావున మరొక 26 రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో వీలైనంత త్వరలో వీటిని పూర్తి చేసి ప్రకటించడానికి శాఖలన్ని సిద్ధమవుతున్నాయి. దీంతో ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఈ స్థాయిలో మార్పులు చేశామని.. కావున ప్రజలు పెట్టుకున్న ఆశలు, అంచనాలు వమ్ము చేయమని ప్రభుత్వం బలంగా చెప్పే ప్రయత్నం చేస్తుంది. 100వ రోజు పెద్ద ఎత్తున వేడుకలా కార్యక్రమాలు నిర్వహించి వీటన్నిటిని ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది..

# రుషికొండ భవనాలపై త్వరలో సీఎం నిర్ణయం..మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు

అమరావతి : వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని ఏపీ మంత్రి నారాయణ విమర్శించారు. నేడు(మంగళవారం) విశాఖపట్నంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో దుర్వాసన ఉండదని, అదే విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖలో డంపింగ్ యార్డును పరిశీలించారు. వచ్చే నెల నాటికి టీడీఆర్ కుంభకోణంపై స్పష్టత వస్తుందని,

ఆ తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖ రుషికొండలో నిర్మించిన భవనాలను ఏం చేయాలనే దానిపై సీఎం చంద్రబాబు త్వరలో నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# కూటమి ప్రభుత్వంపై ఉద్యోగుల్లో మొదలైన అసంతృప్తి



అమరావతి : ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని తెచ్చుకుంటూ ఉంటారు. ప్రతి అయిదేళ్లకు ఓ సారి వారి ఆలోచనల్లో మార్పు వస్తుందనే ప్రచారం సాగుతూ ఉంటుంది. అంతే కాదు ఉద్యోగులతో ఎవరు పెట్టుకున్నా వారు ఇబ్బందులు పడతారు అని కూడా అంటుంటారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో విసిగిన ఉద్యోగులు అంతా టీడీపీ కూటమికే మద్దతు ఇచ్చారు అనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఏది ఏమైనా కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యం చూసినప్పుడు ఉద్యోగ వర్గాలు ఫుల్ హ్యాపీ మూడ్ లో ఉన్నట్లు కనపించింది. కానీ రానురాను ఉద్యోగులు భయపడుతున్నారు అనే చర్చ మొదలైంది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను బయటకు తీసే క్రమంలో తొలి దెబ్బ ఉద్యోగులపైనే పడుతుంది అన్న ఆవేదన కూడా వారిలో దాగుందని అంటున్నారు. సాధారణంగా ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రభుత్వం చెప్పినట్లే చేస్తారు. అందులో తప్పొప్పులకు బాధ్యత ఎక్కువగా రాజకీయ నేతలకే ఉంటుంది. అయితే వారు ఓడినా పెద్దగా ఇబ్బంది ఉండదు. వారు తప్పించుకునే వీలు ఉంటుంది. కాకపోతే ఉద్యోగులే దొరికిపోతుంటారు. ఇప్పుడు వైసీపీ వర్సెస్ కూటమి సాగుతున్న పొలిటికల్ వార్ లో ఉద్యోగులు నలిగిపోతున్నారు అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు ఎక్కడా ఉన్న పనిచేయాల్సిందే. తప్పించుకోవడానికి లేదు. ఇటీవల కొంత కాలంగా ఫైళ్లు దహనం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చర్యలు ఉద్యోగులు మీదే ఉంటాయనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇక తాజాగా ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగులంతా భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. అసలు ఉద్దేశ పూర్వకంగా ఏ ఉద్యోగి ఫైల్స్ తగలపెట్టరని అన్నారు. మదనపల్లి కేసు కోర్టు పరిధిలో ఉందని.. దాని గురించి మాట్లాడటం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. అయినా ఉద్యోగులే దోషులు అన్నట్లు చిత్రీకరిస్తున్నట్లు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద బొప్పరాజు కామెంట్లు చూస్తే రెవెన్యూ ఉద్యోగుల్లో ఆవేదన ఉన్నట్లు అర్థం అవుతుంది. మరి కూటమి ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి.

# 'పది' పాసైన మహిళలకు 'టాటా' ఉద్యోగం

అమరావతి : టాటా గ్రూప్ 4000 మంది మహిళా సాంకేతిక నిపుణులను నియమించుకుంటామని ప్రకటించింది. తమిళనాడు, కర్ణాటకలోని కంపెనీ ఉత్పత్తుల విడిభాగాల తయారీ, అసెంబ్లీ ప్లాంట్లలో పనిచేయడానికి ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళలకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేయబోతున్నట్లు స్పష్టం చేసింది. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ఏటీఎస్), నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ఏపీఎస్) ఆధ్వర్యంలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామని టాటా గ్రూప్ తెలిపింది. ఈ మేరకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ గురించి ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రణాళిక విభాగానికి తెలియజేసింది. రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ముఖ్యమంత్రి పుష్కర్ ధామి నేతృత్వంలో ఈ చర్యలు చేపడుతున్నట్లు టాటా గ్రూప్ పేర్కొంది. ఈ డ్రైవ్‌లో ఎంపికయ్యే మహిళలు తమిళనాడు, కర్ణాటకలోని కంపెనీ ప్లాంట్లలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పింది. తమిళనాడులోని హోసూర్, కర్ణాటకలోని కోలార్ ప్లాంట్లపై టాటా ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎన్ఏపీఎస్‌లో దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు 10 లేదా 12వ తరగతి ఉత్తీర్ణత సాధించాలి. 10, 12వ తరగతి లేదా ఐటీఐ డిప్లొమా ఉత్తీర్ణత సాధించినవారు ఎన్ఏటీఎస్‌కు అర్హులని కంపెనీ తెలిపింది. ఎంపిక ప్రక్రియను విజయవంతంగా



పూర్తి చేసిన వారిని షాప్ ఫ్లోర్ టెక్నీషియన్లుగా నియమిస్తారు. నిర్ణీత వేతనంతో పాటు అభ్యర్థులకు వసతి, ఆహారం, రవాణా సౌకర్యాలను అందిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఇదిలాఉండగా, త్వరలో కంపెనీలో చేరబోయే నాలుగు వేలమంది మహిళలతో టాటా ఉత్పాదకత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దాంతో రానున్న రోజుల్లో ఉత్పత్తులు పెరిగి మార్కెట్ డిమాండ్ తీరుతుంది. ఫలితంగా కంపెనీ రెవెన్యూ అధికమవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.


# యాదాద్రి ఓ అద్భుతం..కేసీఆర్ పై తెలంగాణ గవర్నర్ ప్రశంసలు!




హైదరాబాద్ : యాదాద్రి ఓ అద్భుతం అంటూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పై తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రశంసలు కురిపించారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆలయంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు ఆలయ అర్చకులు. పుష్కరిణి సందర్శన, దీపారాధన అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు గవర్నర్. ఇక గవర్నర్ కు వేద ఆశీర్వచనం నిర్వహించిన ఆలయ అర్చకులు, స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి ఆలయ దర్శనం గొప్ప అనుభూతి ఇచ్చిందని తెలిపారు. మళ్ళీ దేవాలయ దర్శనానికి వస్తానని ప్రకటించారు. తెలంగాణ ప్రజలందరికీ నరసింహ స్వామి ఆశిషులు ఉండాలని కొరుకున్నానని తెలిపారు.

# తెల్లాపూర్ వైపు తెల్లబోయే అభివృద్ధి!

అమరావతి : ఒకప్పుడు హైదరాబాద్ శివారు తెల్లాపూర్ అంటే.. అబ్బో చాలా దూరమే అనుకునేవారు. కానీ ఇప్పుడు తెల్లాపూర్‌లో ఇల్లు లేదా ఫ్లాట్ ఉందంటే అదృష్టవంతుడే అనుకుంటున్నారు. అంతగా అభివృద్ధి చెందింది మరి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు అనుకుని ఉన్న తెల్లాపూర్ ఇప్పుడు హై రైజ్ అపార్టుమెంట్లు, లగ్జరీ విల్లాలకు వేదికగా మారింది. ప్రతి నెలా ఒక బడా కంపెనీ హైరైజ్ అపార్టుమెంట్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తోంది. వాటికి బుకింగ్‌లు కూడా ప్రోత్సాహకరంగా ఉంటున్నాయి. బీహెచ్ఈఎల్‌కు ఓ వైపు ఉండే తెల్లపూర్ మొదటి నుంచి హాట్ ఫేవరేట్ గానే ఉంది. కానీ మధ్యలో ఒడిదుడుకు ఎదుర్కొంది. నల్లగండ్ల వరకూ భారీ ప్రాజెక్టులు వస్తున్నా అవి తెల్లాపూర్ వరకూ రావడానికి టైం పట్టింది. ఇప్పుడు మాత్రం నల్లగండ్ల నిండిపోవడంతో.. తెల్లాపూర్ డెస్టినీగా మారింది. హైదరాబాద్‌లోని టాప్ టెన్ రియల్ ఎస్టేట్ కంపెనీలు ఈ ఏరియాలో ప్రాజెక్టులు చేపట్టాయి. మైహోం ఇక్కడ భారీ పెట్టుబడులు పెడుతోంది. ఇక రాజపుష్ప కేంద్రం అక్కడే. అభివృద్ధికి తగ్గట్లుగానే రేట్లు కూడా భారీగా పెరుగుతున్నాయి. రెడీగా ఉన్న అపార్టుమెంట్లు కనీసం రూ. కోటి పలుకుతోంది. ఇక నాలుగేళ్ల తర్వాత డెలివరీ ఇచ్చే లా భూమి పూజ చేసుకుంటున్న కొత్త



ప్రాజెక్టుల్లో ఫ్లాట్ కోటిన్నరకుపైగానే ఉంటోంది. ఇక్కడ ప్రశాంతమైన గాలి, వాతావరణం ఉండటం అందర్నీ ఆకర్షిస్తోంది. ఐటీ కారిడార్‌లో భాగం కావడం కూడా.. తెల్లాపూర్ అభివృద్ధికి మరో కారణం అనుకోవచ్చు. సాంకేతికంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోకి వస్తున్నా%ౌ% ఇక్కడ మౌలిక సదుపాయాలకు మాత్రం లోటు ఉండదు. కాస్త ధర ఎక్కువైనా ప్రశాంతంగా జీవించాలనుకునేవారికి .. తెల్లాపూర్ ఏరియా మంచి డెస్టినేషన్ అవుతుందంటే అతిశయోక్తి కాదు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# భవనాలను కూల్చేస్తే.. విద్యార్థులను చెట్లకింద కూర్చోబెట్టి చదివిస్తా..





కేశవగిరి : ఒవైసీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ భవనాలను కూల్చేస్తే.. పేద విద్యార్థులను చెట్ల కింద, తటాకం ఒడ్డున కూర్చోబెట్టి చదివిస్తా అని మజ్లిస్ శాసనసభాపక్ష నేత, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాతబస్తీ నషేమన్‌నగర్‌లోని ఒవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో సోమవారం వృత్తి విద్యాకోర్సులు పూర్తి చేసుకున్న మహిళలు, యువతులకు ధ్రువపత్రాలు, కుట్టు యంత్రాలు, బ్యూటీ పార్లర్ కిట్లు అందజేసిన అనంతరం అక్బరుద్దీన్ భావోద్వేగంతో ప్రసంగించారు. 'బుల్లెట్లు కాల్చారు, తల్వార్లు, కత్తులతో దాడిచేశారు. ఎండిపోయిన రొట్టెలు, మాడిన అన్నం పెట్టి నెలకు పైగా జైల్లోనూ పెట్టారు. అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న తనను బలహీన పర్చేందుకు కొందరు కుట్రదారులు పేదలకు ఉచిత విద్య అందిస్తున్న ఒవైసీ పాఠశాల భవనాలను కూల్చేందుకు కుట్ర చేస్తున్నారని' ఆయన అన్నారు. రండి కూల్చండి.. ఏం పర్వాలేదు.. పేద విద్యార్థులకు చెట్ల కింద, తటాకాల ఒడ్డున విద్యాబుద్ధులు చెప్పించి వారిని ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను చేస్తా అని ప్రకటించారు. అన్ని భవనాలను కూల్చేసినా.. మరిన్ని భవంతులను నిర్మిస్తూనే ఉంటానని ప్రకటించారు. పేదలకు ఉచిత విద్య అందిస్తున్న భవనాలను కూల్చాలని చూస్తారా.. మీరు అంధులా.. అని ప్రశ్నించారు.

# ఐదు నిమిషాల్లో గమ్యానికి.. అంతలోనే విషాదం



దేవరకొండ : ఐదు నిమిషాల్లో వారి గమ్యస్థానానికి చేరుకునేవారు..కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేవారు..కానీ విధి మరోలా తలచింది..ఆ ఇద్దరు యువకులను రోడ్డు ప్రమాద రూపంలో బలి తీసుకుంది. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఇద్దరు గిరిజన యువకులు కష్టపడి పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. వారు ఇకలేరనే వార్త ఆ తండాలవాసులను కలచివేస్తుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. దేవరకొండ మండలం గిరిజానగర్‌తండాకు చెందిన ఇస్లావత్ వెంకట్రాములు కుమారుడు ఇస్లావత్ నరేష్(21), ఇదే మండలం సపావట్‌తండాకు చెందిన సపావట్ రాహుల్(19) డీజే టెక్నీషియన్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం డిండి మండలం కాకిబండత ండాలో శుభకార్యానికి డీజే నిర్వహించి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయల్దేరారు. సోమవారం తెల్లవారుజామున బొల్లిగుట్ట వద్దకు రాగానే పంక్చర్ అయిన లారీని నిర్లక్ష్యంగా నిలపడంతో గమనించక ఢీకొట్టారు. వీరిని అంబులెన్స్‌లో దేవరకొండ ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. నరేష్ మార్గమధ్యలో మృతిచెందగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాహుల్ మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

# రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తీగల వంతెన..లండన్ బ్రిడ్జి తరహాలో



కర్నూలు:ఏపీ-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం-సోమశిల వద్ద కృష్ణా నదిపై వంతెన నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఏపీ-తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ సిద్దేశ్వరం-సోమశిల ప్రాంతాల మధ్యనున్న కృష్ణానదిపై భారత్ మాల పరియోజన పథకంలో భాగంగా రూ.1200 కోట్ల వ్యయంతో తీగెల వంతెన నిర్మాణానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల బైపాస్ రోడ్డు వరకు 174 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి (ఎన్ హెచ్-167కె) నిర్మాణాలకు పెద్దపీట వేసింది. అందుకు తగ్గ డిజైన్లను కూడా రూపొందించింది. ఇప్పటికే తెలంగాణలో కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు హైవే పనులు కొనసాగుతున్నాయి. సంగమేశ్వరం నుంచి ఆత్మకూరు, అక్కడి నుంచి నంద్యాల వరకు పనులు చేపట్టాల్సి ఉంది. వీటి నిర్మాణాలకు గాను కేంద్రం నిధులు విడుదల చేసింది. కానీ ఇంకా పనులు ప్రారంభించలేదు.

**పర్యాటక ఆకర్షణగా..**

ఇక్కడ సాధారణ వంతెన కాకుండా పర్యాటక ఆకర్షణగా ఐకానిక్ వంతెన నిర్మించాలని నిర్ణయించారు. సిద్దేశ్వరం-సోమశిల మధ్య దాదాపు 2 కిలోమీటర్ల మేర ఈ వంతెన నిర్మించనున్నారు. కేబుల్ ఆధారిత సస్పెన్షన్ వంతెనగా నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ను ఆమోదించారు. నల్లమల ప్రాంతంలో శ్రీశైలం రిజర్వాయర్ వెనుక జలాల్లో విహరించే సందర్శకులకు ఈ వంతెన పెద్ద ఆకర్షణగా నిలవనుంది. దీనిపై ప్రత్యేకంగా అద్దాల నడక దారిని ఏర్పాటు చేయనున్నారు. ఆలయ శిఖరం రూపంలో పైలాన్, ఎల్ఈడీ లైట్ల వెలుగులతో నిర్మించేలా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ వంతెనను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఈ వంతెన నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి.

**తీగల వంతెనకే కేంద్ర మంత్రి మొగ్గు..**

సార్వత్రిక ఎన్నికల ముందు నుంచి నేటి వరకు నేతలు తీగెల వంతెన స్థానంలో బ్రిడ్జీ కమ్ బ్యారేజీ నిర్మించాలని కొందరు, అలుగు నిర్మించాలని మరి కొందరు నిరసనలు చేస్తూ వచ్చారు. కానీ ఎట్టకేలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీగెల వంతెనకే మొగ్గు చూపుతూ ప్రకటన చేశారు. ఈ వంతెన ప్రపంచంలో రెండవదిగా, దేశంలో మొదటిదిగా చరిత్రలో నిలిచిపోనుంది. వచ్చే నెలలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు రెండ్రోజుల క్రితం కలిసిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసినట్లు తెలంగాణ మంత్రి వెల్లడించారు. ఈ ఐకానిక్ వంతెన నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాలు పర్యాటక శోభను సంతరించుకోనున్నాయి.

**ఆనాడే తెరపైకి సిద్దేశ్వరం అలుగు..**

సిద్దేశ్వరం-సోమశిల ప్రాంతాల మధ్య కృష్ణానదిపై కేంద్ర ప్రభుత్వం తీగెల వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంతకుముందు 1890లో ఏపీ-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన సిద్ధేశ్వరం వద్ద అలుగు నిర్మిస్తే నీరు నిల్వ ఉండి రాయలసీమ జిల్లాలకు నీరందే అవకాశం ఉందని, లేకుంటే సీమ ఎడారిగానే మారనుందని గ్రహించిన ఆంగ్లేయుల కాలంలో అప్పటి రాయలసీమ గవర్నర్, జన వనరుల అభివృద్ధి ఇంజనీర్ సర్ మెకంజి దత్తత మండలమైన కర్నూలు సరిహద్దు కృష్ణానదిపై సర్వే చేశారు. సప్తనది సంగమేశ్వరం వద్ద సిద్దేశ్వరం ప్రాంతంలో రెండు కొండల మధ్య అరకిలోమీటరు పొడవునా అలుగుతో కూడిన వంతెన నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నట్లు చరిత్ర చెబుతోంది. అయితే ప్రపంచ యుద్ధాల కారణంగా ఆ నిర్మాణం ఆగిపోయింది.

**73 ఏళ్ల కిందటే ఆమోదం..**

1951లో అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్లానింగ్ కమిషన్ ఆమోదం తెలిపింది. అప్పటి సీఎం రాజగోపాలాచారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం పదవి కోసం రాయలసీమలోని అనంతపురం జిల్లాకు చెందిన ఓ నాయకుడు ఈ సిద్దేశ్వరం బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి ఒప్పుకోలేదు. దీంతో ఆ ప్రణాళిక నాగార్జున సాగర్ రూపంలో నందికొండ మధ్య నిర్మితమై అటు హైదరాబాద్ నిజాం రాష్ట్రం, ఇటు రాయలసీమ ప్రాంతాల మధ్య అభివృద్ధి నిరోధానికి ఆనాడే విష బీజాలు ఈ ప్రాంత నాయకులు నాటారనే విమర్శలున్నాయి. 2007లో పుట్టి ప్రమాదం తర్వాత 17 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత కేంద్రం రూ.1200 కోట్ల వ్యయంతో తీగల వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కానీ గత ఏడాది మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి తీగల వంతెనకు బదులు బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మించాలని, తద్వారా 60-70 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుని రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీటి ఇబ్బందులుండవని కోరుతూ నిరసన గళం వినిపించారు.

**అలుగు నిర్మిస్తే ప్రయోజనాలివీ..**

ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మదనపల్లె పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయంలో కాసేపు ఆగిన సమయంలో తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ద్వారా రాయలసీమ మేధావుల ఫోరం కేంద్ర మంత్రికి సిద్దేశ్వరం అలుగు ప్రాధాన్యత గురించి వివరించారు. అలుగు నిర్మిస్తే 60-70 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని, తద్వారా పోతిరెడ్డిపాడు ద్వారా సీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందని విన్నవించారు. అలుగు నిర్మాణంపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు. కానీ కేంద్రం ప్రకటించినట్టుగానే తీగెల వంతెన నిర్మాణానికే మొగ్గు చూపడం పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కేంద్ర మంత్రి ప్రకటన నేపథ్యంలో తీగెల వంతెనను సీమ నేతలు మరోమారు అడ్డుకునే ప్రయత్నం చేసే అవకాశాలు లేకపోలేదు.

**లండన్ బ్రిడ్జి తరహాలో వంతెన..**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నిర్మించనున్న కొత్త వంతెన లండన్ సస్పెన్షన్ బ్రిడ్జి తరహాలో నిర్మించనున్నారు. ఇప్పటికే ఏపీ-తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ సిద్దేశ్వరం-సోమశిల ప్రాంతాల మధ్యనున్న కృష్ణానదిపై భారత్ మాల ప్రాజెక్టు లో భాగంగా రూ.1200 కోట్ల వ్యయంతో తీగల వంతెన నిర్మాణానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. వీటికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రెండు కొండల మధ్య పిల్లర్లు కాకుండా లండన్ బ్రిడ్జీ మాదిరిగా అటు ఇటు రెండు పెద్ద టవర్లు నిర్మించాలని నిర్ణయించారు. ఈ రెండు టవర్లకు కేబుల్స్ బిగించి బ్రిడ్జీ ఏర్పాటు చేయడం వల్ల కేబుల్స్ నుంచి బ్రిడ్జీ సప్‌సెంట్ అవుతుంది. ఈ బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి జాతీయ రహదారుల సంస్థ నిర్ణయించింది. వైఎస్ఆర్ సీఎంగా ఉన్న సమయంలో సోమశిల బ్రిడ్జి నిర్మాణం కోసం కొల్లాపూర్ ఎక్స్ రోడ్డులో శిలాఫలకం వేశారు. అప్పట్లో బీఓటీ పద్ధతిన నిర్మించేందుకు రూ.93 కోట్లు కేటాయించారు. కానీ పనులు మొదలు కాలేదు. తిరిగి 2012లో బ్రిడ్జి నిర్మాణానికి రూ.193 కోట్లు, రోడ్డుకు రూ.60 కోట్లు కేటాయించగా రోడ్డు పనులు పూర్తి చేశారు. ఐకానిక్ బ్రిడ్జీ ఏర్పాటు చేయడం వల్ల పర్యాటకంగా ఈ ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటవుతాయని అంచనా వేస్తున్నారు. నల్లమల అందాలు తిలకించేందుకు ఇప్పటికే పర్యాటకులు వస్తుండటంతో ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా మరింత ఆకర్షణీయ ప్రాంతంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# తాపీమేస్త్రీ.. రూ.8 కోట్ల డ్రగ్స్ విక్రయించబోయి..

హైదరాబాద్: ఆయనో తాపీమేస్త్రీ.. పరిచయస్థుడైన ఓ బడా డ్రగ్ డీలర్ 8 కిలోల ఎంఫిటమైన సరకును దాచమని అతనికిచ్చాడు. ఇంతలో ఆ డ్రగ్ డీలర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తన వద్దే ఉన్న సరకును విక్రయిస్తే రూ.కోట్లలో సంపాదించవచ్చని తాపీమేస్త్రీ ప్రణాళిక వేశాడు. కానీ పోలీసులకు అడ్డంగా చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను నగర సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన కుంచాల నాగరాజు(34) తాపీమేస్త్రీగా పని చేస్తూ కుత్బుల్లాపూర్ మండలం షాపూర్‌నగర్‌లో నివసిస్తున్నారు. 2008లో పలు ప్రాంతాల్లో రసాయనాలు నిల్వ చేసే గోదాములు నిర్మించాడు. అప్పుడే తన గ్రామానికే చెందిన జి.అంజిరెడ్డితో పరిచయమైంది. అతను పెద్దఎత్తున మత్తుపదార్థాలు తయారు చేసి సరఫరా చేసేవాడు. ఈ ఏడాది జూన్‌లో అంజిరెడ్డి గుమ్మడిదల సమీపంలోని బొంతపల్లి వద్ద డ్రగ్ తయారీ కేంద్రానికి నాగరాజును తీసుకెళ్లాడు. అక్కడ భారీఎత్తున నిల్వ చేసిన అల్ప్రాజోలం విక్రయిస్తే వచ్చే లాభాల గురించి వివరించాడు. మూడు ప్లాస్టిక్ కవర్లలో నిల్వ చేసిన ఎంఫిటమైన్ ముడిసరకును నాగరాజుకు అప్పగించి భద్రపరచమని సూచించాడు.

**అంతలో ఏమైందంటే..**

టీజీన్యాబ్ పోలీసులు జూన్ నెలలో గుమ్మడిదలలోని డ్రగ్స్ తయారీ కేంద్రంపై దాడి చేయడంతోపాటు అంజిరెడ్డిని అరెస్టు చేశారు. దీంతో రెండు నెలలపాటు వేచి చూసిన నాగరాజు.. తన వద్దనున్న ఎంఫిటమైన్ సరకును విక్రయించి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. గుమ్మడిదలకు చెందిన వినోద్‌కుమార్‌గౌడ్, దుండిగల్ నివాసి శ్రీశైలంల సహాయంతో ఆదివారం డ్రగ్స్‌తో కారులో బయల్దేరారు. సోమవారం హెచ్‌న్యూ, బోయినపల్లి పోలీసుల వాహన తనిఖీల్లో ముగ్గురూ పట్టుబడ్డారు. నిందితుల నుంచి రూ.8.5 కోట్ల విలువైన 8.5 కిలోల ఎంఫిటమైన్, 3 మొబైల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు జ్యుడిషియల్ రిమాండులో ఉన్న అంజిరెడ్డిని, నాగరాజును పోలీసు కస్టడీకి తీసుకొని విచారిస్తామని సీపీ పేర్కొన్నారు.

# విదేశీ విద్యార్థుల సంఖ్యపై ఆస్ట్రేలియా పరిమితులు..!



అమరావతి : వలసలను నియంత్రించే దిశగా ఆస్ట్రేలియా మరికొన్ని చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితులు విధించనుంది. 2025 ఏడాదికిగానూ ఆ సంఖ్యను 2,70,000కు పరిమితం చేయనుంది. అయితే దీనిపై విశ్వవిద్యాలయాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నాయి. విశ్వవిద్యాలయాల్లో 1,45,000, స్కిల్ ట్రైనింగ్ సెక్టార్‌లో 95,000 మంది విదేశీ విద్యార్థులను అనుమతించేలా ప్రభుత్వం పరిమితులు విధించనుందని ఆస్ట్రేలియా విద్యాశాఖమంత్రి జాసన్ క్లేర్ తాజాగా వెల్లడించారు. అయితే 2023 ఆర్థిక సంవత్సరంలో ఆరు లక్షల విద్యార్థి వీసాలు మంజూరు అయ్యాయి. అంతక్రితం సంవత్సరాలతో పోల్చుకుంటే ఆ సంఖ్య చాలా ఎక్కువ కావడం గమనార్హం. ఈ నిర్ణయంతో 2025 సంవత్సరానికి గానూ విశ్వవిద్యాలయాల్లో 15 శాతం ఎక్కువగా, ఒకేషనల్ కాలేజీల్లో 20శాతం తక్కువగా విద్యార్థులను అనుమతించనున్నట్లు క్లేర్ వెల్లడించారు. దీనిపై విశ్వవిద్యాలయాలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిర్ణయం అంతర్జాతీయ విద్యను దెబ్బతీస్తుందనే వాదన తప్పని అన్నారు. ఈ చర్యపై యూనివర్సిటీస్ ఆస్ట్రేలియా ఛైర్మన్ డేవిడ్ లాయిడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది తృతీయ విద్యారంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఏదో ఒక రంగం మూల్యం చెల్లించుకునేలా వలస నియంత్రణలు ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఇది ఆస్ట్రేలియా పరిశోధన సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దేశంలో ఐదేళ్లకాలంలో వలసలకు మద్దతు తగ్గుతూ వస్తోంది. ఇదిలా ఉంటే.. 2023 సంవత్సరంలో ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థలో విదేశీ విద్యార్థుల వాటా 48 బిలియన్ల డాలర్లుగా ఉండటం గమనార్హం. ఆస్ట్రేలియాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థులు, తక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తుల వీసా నిబంధనలు కఠినతరం చేయనున్నట్లు ఆస్ట్రేలియా గతంలో వెల్లడించింది. తద్వారా వచ్చే రెండేళ్లలో వీరి వలసలను సగానికి తగ్గించవచ్చని అంచనా వేసింది. గతంలో ఈ దేశ ప్రధాని మాట్లాడుతూ.. దేశంలో వలసలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయని, దీన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్ సమయంలో ఏర్పడిన కార్మికుల కొరతను భర్తీ చేసేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం భారీ స్థాయిలో వలసలను ప్రోత్సహించింది. దాంతో విదేశీ విద్యార్థులు, నిపుణులు ఆస్ట్రేలియా వైపు దృష్టి సారించారు. అప్పటికే గృహ సంక్షోభం ఎదుర్కొంటున్న ఆస్ట్రేలియాపై ఈ పరిణామం మరింత ఒత్తిడి పెంచింది. ఇలా గృహ సంక్షోభం వేళ భారీ స్థాయిలో వలసలు రావడం స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థి, నిపుణుల వలసలను సగానికి తగ్గించి.. కేవలం అత్యంత నైపుణ్యం కలిగిన వారికే శాశ్వత నివాసం కల్పిస్తూ దేశంలోకి అనుమతించేందుకు ఆస్ట్రేలియా ప్రయత్నాలు చేస్తోంది.

# చెరువును ఆక్రమించలేదు.. తప్పని తేలితే నా గెస్ట్ హౌస్ కూల్చేయండి: ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి



హైదరాబాద్: ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు. చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు. "ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే నేనే కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నా" అని చెప్పారు.

# వైసీపీ నేతలకు ఏమైంది.. జగన్ మౌనంగా ఎందుకు ఉంటున్నారు..?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటాయి. ఒకరు ఎత్తు వేస్తే.. మరొకరు పైఎత్తు వేస్తూ రాజకీయం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీకి చెందిన నేతలపై ఎప్పుడు ఓ కన్నేసి ఉంచుతారు. అందుకే లీడర్లు చాలా జాగ్రత్తగా ఉంటారు. కానీ.. కొందరు వైసీపీ లీడర్లు మాత్రం ఎన్నికల్లో ఓడిపోయినా మారడం లేదు. దీంతో ఆ పార్టీకి, పార్టీ అధినేతకు తీవ్ర నష్టం జరుగుతోంది. అయితే.. ఇలాంటి నేతలపై జగన్ ఏం చర్యలు తీసుకుంటున్నారు అని కేడర్ ప్రశ్నిస్తున్నారు.

**పార్టీకి తలనొప్పిగా మారిన ఆ ఇద్దరి తీరు..**

2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా వైసీపీ ఓడిపోయింది. దీంతో జగన్ కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్నా.. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై బయటకు వచ్చి స్పందించారు. దీంతో కేడర్ కాస్త యాక్టివ్ అయ్యింది. సరిగ్గా ఈ సమయంలోనే.. రాజకీయ ప్రత్యర్థులకు ఇద్దరు వైసీపీ నేతలు ఆయుధాలు ఇచ్చారు. వారిలో ఒకరు దువ్వాడ శ్రీనివాస్ కాగా.. మరొకరు ఎమ్మెల్సీ అనంతబాబు. వీరి వ్యవహారం ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

**కుటుంబ గొడవలతో దువ్వాడ..**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం దాదాపు 15 రోజులుగా ఏపీ రాజకీయాల్లో నానుతోంది. ఆయన భార్య వాణి 10 రోజుల పాటు ఆందోళన చేసింది. దివ్వెల మాధురి అనే మహిళ కారణంగా దువ్వాడ శ్రీనివాస్ వారికి దూరంగా ఉంటున్నారని ఆరోపించింది. ఈ వ్యవహారం రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై స్పందించిన జగన్.. దువ్వాడను టెక్కలి నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పటికే రాజకీయంగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

**తాజాగా అనంతబాబు వీడియో..**

ఎమ్మెల్సీ అనంతబాబుపై గతంలోనే హత్యా ఆరోపణలు ఉన్నాయి. ఆయన జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంట్లో అనంతబాబు అభ్యంతరకరంగా వ్యవహరించారు. ఆ వీడియో నిజమా.. ఎడిట్ చేసిందా అనే విషయం పక్కనబెడితే.. రాజకీయంగా వైసీపీకి, జగన్‌కు నష్టం చేసింది. అనంతబాబు బయటకు వచ్చి వివరణ ఇచ్చేలోగా ప్రత్యర్థి రాజకీయ పార్టీ దాన్ని ఆయుధంగా వాడుకొని జగన్‌ను ఇరకాటంలోకి నెట్టింది.

**అధికారంలో ఉన్నప్పుడు కూడా..**

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీ నేతలపై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అవంతి శ్రీనివాస్, అంబటి రాంబాబు ఆడియోలు అని చెప్పే వాయిస్ రికార్డింగ్‌లు రాజకీయ రచ్చకు కారణమయ్యాయి. అవి అసెంబ్లీలో మాటల యుద్ధానికి దారితీశాయి. ఆ తర్వాత హిందూపూర్ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారం రచ్చ రచ్చ అయ్యింది. అది కూడా నిజమా.. అబద్ధమా అని తేలేలోగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. జగన్ ఎంత జాగ్రత్తగా ఉన్నా.. ఇలాంటి ఘటనలు ఆయన్ను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

**జగన్ పెద్దగా పట్టించుకోవడంలేదా..**

ఇలాంటి ఆరోపణలను జగన్ పెద్దగా పట్టించుకోవడం లేదా అనే చర్చ జరుగుతోంది. తమ పార్టీ నేతలపై వచ్చిన ఆరోపణల గురించి స్పందించకపోయినా.. వారిపై చర్యలు తీసుకుంటే బాగుండేది అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీకి జగనే బాస్ కాబట్టి ఏ నిర్ణయం తీసుకున్నా ఎదురించే వారు ఉండరు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సబ్ కలెక్టర్ ఆఫీసులోకి సీఐడీ చీఫ్ ఎంట్రీ, సీన్ రీ కనస్ట్రక్షన్, రాత్రి ఏం జరిగింది చెప్పండి

అమరావతి : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం కేసు దర్యాప్తు వేగవంతమైంది. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం ఎలా జరిగింది ?అంటూ పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఆ కార్యాలయం ఆవరణంలో అధికారులు మరోసారి పరిశీలించి వివరాలు సేకరించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీన్ రీ కన్స్ట్రక్షన్ నిర్వహించిన అధికారులు అగ్ని ప్రమాదం జరిగిన తీరుపై మరోసారి దర్యాప్తు చేశారు.సోమవారం రాత్రి 10 గంటల నుండి మంగళవారం వేకువజామున మూడు గంటలు కొరకు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దర్యాప్తు జరిగింది. ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దర్యాప్తు చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఆ జిల్లా అడిషనల్ ఎస్పీ రాజకుమార్, మదనపల్లె డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పాల్గొన్న అధికారులు విచారణ చేసి వివరాలు సేకరించారు.మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాలి బూడిదైన వివిధ డాక్యుమెంట్ లకు సంబంధించి అధికారులు సీన్ రీకన్స్ట్రక్షన్ చేశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గౌతమ్ తేజ్ అలియాస్ తేజ్ ను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంలో గౌతమ్ తేజ్ ను మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి తీసుకువచ్చి సీన్ రీకన్స్ట్రక్షన్ లో భాగంగా అక్కడే అతని నుండి వివరాలు సేకరించారు. అదే సమయంలో గతంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓగా పనిచేసిన హరిప్రసాద్ ను కూడా సబ్ కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి ఆయన నుండి వివరాలు సేకరించారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఆ రోజు రాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే విధుల్లో ఉన్న నిమ్మనపల్లె వీఆర్ఏ రమణను కూడా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి ఆయన నుండి వివరాలు సేకరించారు.అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో బీరువాలో కారు ఇంజిన్ ఆయిల్ ఉన్న విషయం తెలిసిందే. ఆ కారు ఇంజిన్ ఆయిల్ ని గౌతమ్ తేజ్ ఎందుకు తీసుకొచ్చాడు, ఎందుకు అక్కడ బీరువాలో పెట్టాడు అంటూ అక్కడే గౌతమ్ తేజ్ ను విచారణ చేసి వివరాలు సేకరించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధవ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రధాన అనుచరుడైన మాధవ రెడ్డి కోసం నెలరోజుల నుండి పోలీసులు వెతుకుతున్నా ఆయన ఆచూకీ మాత్రం చిక్కలేదు. ఈ సందర్భంగా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రీ కన్స్ట్రక్షన్ నిర్వహించిన అధికారులు సమాచారం సేకరించడం హాట్ టాపిక్ అయ్యింది. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం కేసు విచారణ త్వరలోనే ఓ కొలిక్కి వస్తుందని సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ అంటున్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని వదిలిపెట్టను : జేసీ ప్రభాకర్ రెడ్డి



అమరావతి : అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఇసుక అక్రమంగా 25 మంది రవాణా చేస్తున్నారని అన్నారు.గతంలో అక్రమ ఇసుక అరికట్టేందుకు ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేదు. నాకోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డారు. ఇసుక రవాణా చేసి నాకు దూరం కావొద్దంటూ జేసీ సూచించారు.ఇసుక అవసరమైతే మున్సిపాలిటీ ద్వారా రవాణా చేస్తాం అని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇసుక ఎట్లా అమ్మాలో నాకు తెలుసు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ఓనర్లను వదిలిపెట్టను. మీరేనా డబ్బులు సంపాదించుకునేది మిగతావారు లేరా? అంటూ కొందరు టిప్పర్ ఓనర్లపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో 68.12 శాతం పోలింగ్ అయితే..82 శాతం ఎలా అయింది - అంబటి



అమరావతి : ఏపీలో 68.12 శాతం పోలింగ్ అయితే..82 శాతం ఎలా అయిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు. సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారిని కలిసింది వైసీపీ బృందం.ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మే 13వ తేదీన ఎన్నికలు జరిగితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయన్నారు. కూటమి గెలుపు షాక్ ఇచ్చింది.. మొదట నమ్మలేకపోయామని చెప్పారు. ఓట్ ఫర్ డెమాక్రసీ అనే సంస్థ పోలింగుపై అనుమానాలు వ్యక్తం చేసిందని భారత ఎన్నికల సంఘం ఈ అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు.ఏ లోపం లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పాల్సిన బాధ్యత ఈసీకి ఉందని%ా%ఎన్నికలయ్యాక ఏపీలో 68.12 శాతం పోలింగ్ పూర్తి అయిందని ఈసీ చెప్పిందని గుర్తు చేశారు. తర్వాత 76.5 శాతానికి పెరిగింది. ఫైనలుగా 80.66శా తంగా ప్రకటించారన్నారు. కౌంటింగ్ సమయంలో 82 శాతం పోలింగ్ జరిగినట్లుగా ఈసీ చెప్పిందని తెలిపారు. ఎన్నికల సంఘం ఈ అనుమానాలు క్లియర్ చేయాలని కోరారు. ఇవాల్టి వరకు ఫామ్-20 అంటే ఏ నియోజకవర్గంలో ఎన్ని ఓట్లు.. ఎవరికి పోల్ అయ్యాయని చెప్పలేదన్నారు. ఇదోక అసాధారణమైన చర్య.. ఎందుకు ఆలస్యం అయిందని ప్రశ్నించారు. ఫైనల్ ఫిగరుకి కౌంటింగ్ ఫీగరుకి ఎందుకు తేడా వచ్చింది.. ఇది దురదృష్టం అన్నారు.

# పట్టాలెక్కుతున్న వందేభారత్ స్లీపర్



అమరావతి : భారతీయ రైల్వే అత్యాధునిక రైళ్లయిన వందేభారత్ పై ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దేశంలోని ప్రధాన నగరాల మధ్య ఉన్న ఎక్కువ దూరాన్ని తక్కువ సమయంలో చేరుకునేలా సెమీ హైస్పీడ్ రైళ్లయిన వందేభారత్ ను ప్రవేశపెట్టారు.టికెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయనే ఫిర్యాదు మినహా అన్ని సౌకర్యాలతో ప్రయాణికులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం వీటిల్లో కూర్చొని ప్రయాణం చేయడానికి మాత్రమ సౌకర్యం ఉంది. దీంతో త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్న సంగతి తెలసిందే. వీటికి సంబంధించిన పనులు చెన్నైలోని రైల్వే ఇంటిగ్రెట్ కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్నాయి.

### గుజరాత్ లో వందే మెట్రో

వందేభారత్ తోపాటు దేశవ్యాప్తంగా వందే మెట్రో నడిపించాలని నిర్ణయిం తీసుకున్నారు. తొలి వందే మెట్రో గుజరాత్ లో నడుస్తోంది. దశలవారీగా దీన్ని అన్ని ప్రధాన నగరాలకు విస్తరించనున్నారు. చెన్నై ఐసీఎఫ్ లో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ బెంగళూరు ప్లాంట్ లోకోచ్ లను తయారు చేస్తోంది. సెప్టెంబరు 20వ తేదీకి ఇవి చెన్నైకి చేరుకుంటాయి. తర్వాత అన్నిరకాల పరీక్షలు జరపడానికి 20 రోజుల సమయం పడుతుంది. ఇది గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దుతున్నారు. అన్నిరకాల పరీక్షలతోపాటు ట్రయల్ రన్ పూర్తయిన తర్వాత ఈ ఏడాదే ఇవి పట్టాలెక్కబోతున్నాయి.

### ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా

యూరోపియన్ దేశాల్లో ప్రయాణించే రైళ్లల్లో ఉండ ప్రపంచస్థాయి ప్రమాణాలను భారతీయ రైల్వే అందించబోతోంది. రాత్రివేళ లైట్లు ఆపేసినప్పుడు వాష్ రూమ్ కు వెళ్లాలంటే వారికి కింద LED స్ట్రిప్స్ ఉంటాయి. ఈ రైళ్లల్లో ప్రయాణించే ప్రయాణికుల కోసం రైల్వే సహాయకులు ఉంటారు. వారికి కూడా ప్రత్యేక బెర్త్ లను ఏర్పాటు చేస్తారు. మొత్తం 6 కోచ్ లతో ఉండే వందేభారత్ స్లీపర్ లో 823 బెర్త్ లు ఉంటాయి. థర్డ్ ఏసీ కోచ్ లు 11, సెకండ్ ఏసీ కోచల్ 4, మొదటి ఏసీ ఒక కోచ్ ఉంటాయి. మొత్తం మీద 823 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ కు చెందిన మేధా సర్వో డ్రైవ్స్ లిమిటెడ్, యూరోపియన్ రైలు కన్సల్టెంట్ సంయుక్తంగా సేవలందిస్తున్నాయి.

# సికింద్రాబాద్ స్టేషన్ ఆధునీకరణ తర్వాత జరిగే మార్పులివే.. అచ్చంగా ఎయిర్‌పోర్ట్‌లాగే



హైదరాబాద్ : ప్రతీరోజూ వేలాది మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి సికింద్రాబాద్ స్టేషన్ వస్తుంటారు. అటు నార్త్ ఇండియాకు వెళ్లే వారితో పాటు సౌత్ ఇండియాకు వెళ్లే వారితో రైల్వే స్టేషన్ నిత్యం కిటకిటలాడుతుంటుంది.ఇక లోకల్ ట్రైన్స్ ఎక్కేందుకు వచ్చే హైదరాబాదీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకోనున్న విషయం తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు రూ. 700 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అత్యంత ఆధునికరీంచనున్నారు. మరో ఏడాదిన్నరలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి కానున్నాయి. ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. అయితే ఆధునీకరణ పనులు పూర్తయిన తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎయిర్ పోర్ట్ తరహా వ్యవస్థను అమలు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది.ఇకపై ఎవరు పడితే వారు రైల్వే ప్లాట్ ఫామ్స్‌పై లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోనున్నారు. రైలు వస్తుందన్న ప్రకటన వచ్చే వరకు ప్రయాణికులు వెయిటింగ్ హాల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఇక ప్రయాణీలకు లగేజీ స్క్రీనింగ్ కోసం రూ. 6 కోట్ల వ్యయంతో రెండు భారీ లగేజీ స్క్రీనింగ్ మిషిన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికులు కచ్చితంగా తమ లగేజీని ఈ స్క్రీనింగ్‌లో చెకింగ్ పూర్తి చేయించుకునే లోనికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. రైలు బయలుదేరే కంటే కాస్త ముందుగానే స్టేషన్‌కు చేరుకోవాల్సి ఉంటుంది.రైలు టికెట్ తీసుకున్న తర్వాత ప్రయాణికులు నేరుగా వెయిటింగ్ హాల్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. రైలు ప్లాట్‌ఫామ్ మీదికి రావడానికి 15 నిమిషాల ముందు ప్రకటన చేస్తారు. అప్పుడు మాత్రమే ప్రయాణికులు ప్లాట్‌ఫామ్ మీదకు వెళ్లే అవకాశం లభిస్తుంది. అప్పటి వరకు ప్రయాణికులు షాపింగ్ లేదా విశ్రాంతి తీసుకోవచ్చు. ఇందుకు అనుగుణంగా రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఎన్నో అధునాతన సదుపాయాలతో నిర్మాణం జరుపుకుంటోన్న రైల్వే స్టేషన్ ఎప్పుడెప్పుడు అందుబాటులోకి వస్తుందా అని ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు.

# కవితకు భారీ ఊరట..!




హైదరాబాద్ : ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆమెకు బెయిల్ లభించింది.ఈ మేరకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను జారీ చేసింది.ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడిన ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు కవిత. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగుతున్నారు. తీహార్ జైలులో ఉంటూ ఈడీ విచారణను ఎదుర్కొంటోన్నారు. ఇదే కేసులో సీబీఐ అధికారులు సైతం కవితను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.బెయిల్ కోసం ఆమె చేసిన ప్రయత్నాలేవీ కూడా ఫలించలేదు. వాటన్నింటినీ ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం తోసిపుచ్చుతూ వచ్చింది. జ్యుడీషియల్ కస్టడీని ఎప్పటికప్పుడు పొడిగించింది. ఈడీ, సీబీఐ తరఫు న్యాయవాదుల వాదనలతో ఏకీభవిస్తూ వచ్చింది ఢిల్లీ కోర్టు. బెయిల్ పిటీషన్లపై సానుకూలంగా స్పందించలేదు.ఈ క్రమంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు కవిత. బెయిల్ మంజూరు చేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్లను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదోపవాదాలను ఆలకించిన తరువాత కవితకు బెయిల్ మంజూరు చేసింది.వాదనలు జరిగే సమయంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి టీ హరీష్ రావు.. సుప్రీంకోర్టులోనే ఉన్నారు. బెయిల్ పిటీషన్‌పై వాదనలను స్వయంగా తిలకించారు. బెయిల్ లభించవచ్చనే ఉద్దేశంతో ముందుగానే కేటీఆర్, హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టుకు వచ్చారు.

# ఏపీకి గుడ్ న్యూస్.. 12 పారిశ్రామిక వాడల జాబితాలో ఏపీకి పెద్దపీట



అమరావతి : కేంద్రం ప్రభుత్వం ఏపీకి తీపి కబురు అందించనుంది. కేంద్రం పాతిక వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశ వ్యాప్తంగా 12 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.అలా పారిశ్రామిక పార్కుల ఏర్పాటు జాబితాలో ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయనున్న 12 పారిశ్రామిక వాడల జాబితాలో బీహార్, ఆంధ్ర ప్రదేశ్, యూపీ, ఉత్తరాఖండ్, కేరళ, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం ఒక్కటే తరువాయి అని తెలుస్తోంది. కేంద్రం నిర్ణయంతో పారిశ్రామిక వృద్ధి, ఆర్థిక పురోగతిని గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.ఈ కొత్త ప్రాజెక్టులు రూ. 1.5 ట్రిలియన్ పెట్టుబడులను ఆకర్షించగలవని కేంద్రం భావిస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా గృహ, వాణిజ్య ప్రాంతాలతో కూడిన సగటు పారిశ్రామిక నగరాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలవని విశ్వసిస్తోంది. ఈ పారిశ్రామిక పార్కుల ద్వారా దేశీయంగా తయారీని పెంచడం, ఉపాధిని సృష్టించడం సాధ్యమని కేంద్ర ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. సహజంగానే విజనరీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ పెట్టుబడులను ఆకర్షించగలుగుతుందనడంలో సందేహం లేదు.

# ఏపీలోని రైతులకు రూ.1.60 లక్షలు... ఇలా అప్లై చేయండి



అమరావతి : ఏపీలో కొలువుదీరిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు వారికి అవసరమైన అన్నిరకాల సహాయక చర్యలను ఎప్పటికప్పుడు అందజేస్తోంది.తాజాగా రాష్ట్రంలోని రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పశు కిసాన్ క్రెడిట్ కార్డులను తీసుకువచ్చింది. రాష్ట్రంలో ఎంతోమంది రైతులు పశుపోషణ చేస్తున్నారు. వాటికి అవసరమైన దాణా కొనుగోలుతోపాటు పశువులను కొనుగోలు చేసేందుకు ఆర్థిక ఇబ్బందులవల్ల వెనకడుగు వేస్తుంటారు. ఇలాంటివారిని ఆదుకునేందుకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను కేంద్రం తీసుకువచ్చింది.పశు సంవర్థక శాఖ కు చెందిన అధికారులు, సిబ్బంది సంబంధిత బ్యాంకు యాజమాన్యంతో సమన్వయం చేసుకొని అర్హులైన రైతులకు వీటిని మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో వీటిని జారీచేయగా, మరికొన్ని జిల్లాల్లో జారీచేయాల్సి ఉంది. ఈ క్రెడిట్ కార్డులద్వారా బ్యాంకులు రైతులకు రూ. 1.60 లక్షల వరకు ఇస్తాయి. అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకొని పాల విక్రయాన్ని పెంచుకోవాలి. వాటి ఆదాయంద్వారా వచ్చిన డబ్బును తిరిగి 40 రోజుల్లోగా చెల్లించడానికి అవకాశం ఉంది. ఇలా 40 రోజుల్లోనే చెల్లించడంవల్ల వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. వీటిద్వారా అదనపు పశువులను కూడా కొనుగోలు చేసుకోవచ్చు. అంతేకాదు.. ఈ కార్డులతో ఆన్ లైన్ చెల్లింపులు చేయవచ్చు. జాగ్రత్తగా ఉపయోగించుకుంటే ఎటువంటి వడ్డీ భారం లేకుండా ఆర్థిక అవసరాలన్నీ తీరతాయి.

### 40 రోజులు దాటితే ఏడు శాతం వడ్డీ2

40 రోజుల దాటిన తర్వాత చెల్లిస్తే ఏడుశాతం వడ్డీని వసూలు చేస్తారు. అందులో మూడు శాతం ప్రభుత్వం రాయితీగా ఇస్తుంది. అంటే రైతు కేవలం నాలుగు శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుంది. కేంద్ర ప్రభుత్వం పశు కిసాన్ క్రెడిట్ ద్వారా రూ. 3 లక్షల రుణాన్ని నాలుగు శాతం వడ్డీకి అందజేస్తోంది. ఇందులో రూ. 1.6 లక్షల వరకు ఎటువంటి హామీ అవసరంలేదు. రైతులకు ఎప్పుడు డబ్బులు అవసరమైతే అప్పుడు అతి తక్కువ వడ్డీ ధరలకు చాలా సులువుగా వీటిద్వారా రుణాలను పొంది ఉర్థికంగా ఉపశమనం పొందొచ్చు.

# రిటైరయ్యే ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. ఇలా రీ ఎంట్రీ..!



అమరావతి : రిటైరయ్యే ఉద్యోగులకు శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మళ్లీ వాళ్లు ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించేందుకు విధివిధానాలు ఖరారు చేసింది.రిటైరైన ఉద్యగులను మిడిల్ లెవల్ ఆఫీసర్లుగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా రీ అపాయింట్‌మెంట్ కోసం విధివిధానాలు విడుదల చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. గతంలో ఎలాంటి విధి విధానాలు పాటించకుండానే నియామకాలు జరిగాయని జీవోలో వెల్లడించింది.. ఇప్పుడు విధివిధానాలు నియామకం కోసం ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీలునియమిస్తూ జీవో విడుదల చేసిది.. డిప్యూటీ సెక్రటరీ / డిప్యూటీ డైరెక్టర్ క్యాడర్ లో వారిని నియమించాలనుకుంటే దాని కోసం స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేసింది.. ఛీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సీఎస్ లతో కమిటీ ఏర్పాటు చేశారు. డిప్యూటీ సెక్రటరీ / డిప్యూటీ డైరెక్టర్ అంతకన్నా కింది స్థాయిలో రిటైర్డ్ ఉద్యోగుల నియామకాలకు జీఏడీ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.. స్క్రీనింగ్ కమిటీ ఆమోదం పొంది ఎవ్వరినైనా రీ అపాయింట్మెంట్ చేసుకోవాలంటే ముఖ్యమంత్రి అనుమతి పొందాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.

# BJP's Siddharth Nath Singh reacts to CM Yogi's 'Batenge to Katenge' remarks




Prayagraj (Uttar Pradesh): Reacting to the UP CM Yogi Adityanath's remarks of "Batenge to Katenge", BJP leader Siddharth Nath Singh on Tuesday said that his statement is true.Saying that we need to remain vigilant, he further claimed that leaders like Rahul Gandhi and Akhilesh Yadav are trying to divide the nation based on caste, language and region.Speaking to ANI, on UP CM Yogi Adityanath's remarks, BJP leader Siddharth Nath Singh said, "Out of 5 resolutions that our PM has, one is to - remain vigilant from those who try to divide people based on caste, language and region. The CM has said 'batoge to katoge', and he has given the example of Bangladesh. It's true, as it is evident from what happened in 1947. Even today, Rahul Gandhi and Akhilesh Yadav, the way they are trying to divide Hindus based on caste is a dangerous turn.""Not only this, Rahul Gandhi also says there should be a caste census but when he goes to Jammu and Kashmir, he ties up with the National Conference and advocates for revoking Article 370 and under this article, OBCs, Dalits, Pahadi and the Gujjar community don't get any resolution. On one side he is promising something in Jammu and Kashmir and on the other side he is talking about something else, it is a step to divide the country. That's why we need to remain vigilant from those who try to divide people based on caste, language and region and that's what CM Yogi said," Singh said.Singh further asserted that the BJP government in both centre and state is capable of maintaining unity and integrity of the country "Whether it is our Prime Minister or our government, in the state and centre, we are capable of handling the unity and integrity of the country, but it is also our duty to remain vigilant on the people who want to divide the country whether it is Akhilesh Yadav or Rahul Gandhi or any parties in different regions of the country," said Singh.Uttar Pradesh Chief Minister Yogi Adityanath said on August 26 that the "nation will be empowered only when we stay united" while warning, "if we are divided, we will be destroyed."His comments came in the aftermath of the political crisis in the neighbouring country Bangladesh where Sheikh Hasina, the former Prime Minister, was forced to flee the country following weeks of deadly protests. The remarks were made at a rally in Agra on August 26 after unveiling the statue of Rashtraveer Durgadas Rathore."Nothing can be above the nation. And the nation will be empowered only when we are united. 'Batenge to Katenge'. You are seeing what is happening in Bangladesh. Those mistakes should not be repeated here... 'Batenge to Katenge, Ek Rahenge to Nek Rahenge'...," CM Yogi said while addressing a gathering.

## Yunus-led Bangladesh has retained Sheikh Hasina's template

Shakib, a former lawmaker of Sheikh Hasina's Awami League, was among 147 people against whom charges in a murder case have been filed by one Rafiqul Islam in a Dhaka police station.Islam has also named deposed Prime Minister Sheikh Hasina, many former ministers and lawmakers including film star Ferdous Ahmed, and Awami League secretary general Obaidul Quader as accused in the murder.

Targeting the innocent

On August 5, Islam's son Rubel was shot during the student protest agitation over job quotas that plunged Bangladesh into political turmoil. He was wounded in the firing and died in a hospital after two days, the FIR said.Islam's lawyer has demanded that Shakib be kept out of the Bangladesh team in all formats of cricket.However, Shakib was not in Bangladesh on August 5 or at any time during the protests, since he was playing for Bangla Tigers Mississauga at the Global T20 Canada league in Brampton from July 26 to August 9.Before that, he was in the US to play in the Major League Cricket, until mid-July.

Vested interests at work?

So, if the presence at the spot during a crime is an issue when one is accused of murder, Shakib clearly does not fit the bill.Lawyers in Dhaka say it is also improbable that Shakib would try to have Rubel killed, considering the two did not know each other. They wonder if Rafiqul Islam would himself try to implicate Shakib in the case, or whether he did this at someone's behest.The lawyers further say the case against Shakib has possibly been filed only because he was an Awami League MP and that it has hardly any merit.It would be interesting to see how it plays out at the trial stage with the judges. Similar cases of murder have been filed against a TV journalist couple, Farzana Rupa and her husband Shakil Ahmed, both working for the pro-Awami TV channel Ekattor TV, and scores of others with no prima facie evidence of involvement.

Cricketer in trouble

The trend is ominous. Along with naming possibly some of those actually involved in violence against the protestors, many others like Shakib are being accused just because some powerful decision-maker or interest group close to the new dispensation wants to settle scores.Shakib has his share of enemies in Bangladesh cricket; they envy either his stardom or his political connections or both. He is not available for a comment as he is in Pakistan and may want to consult his lawyers before speaking to the media.Sources close to the star all-rounder say Shakib was never politically very active. He was offered a party ticket for parliamentary polls because the Awami League was looking for its share of stars, as many political parties do in the rundown to elections.

Repeat of Hasina tactics

Interestingly, the present interim government seems to follow the same template pursued during the Hasina regime -?framing targeted individuals on trumped-up charges that may not necessarily lead to convictions but will be good enough to harass and intimidate the target for a long time.For the interim government's chief adviser Nobel laureate Muhammad Yunus, who has been high on promising the rule of law, which he says was severely compromised

# Mohanlal steps down as president of AMMA

Kochi: In the wake of the ongoing controversy which shakes up Malayalam film industry like never before, Megastar Mohanlal has stepped down from the post of president of Association of Malayalam Movie Artistes (AMMA) on Tuesday. It is reported that the resignation has come as the result of growing dissent within the organisation regarding the stand of the organisation in connection with Hema Committee Report and the seemingly unstoppable allegations which have been coming thick and fast, tarnishing the image of the actors and the organisation.On Tuesday, news about the resignation of a section of the executive committee has been doing the rounds in film circles. The move of the section of the committee is being seen as the growing dissent in the committee. Following the resignation of the 17 members of the executive committee members, the committee has been disbanded.Besides President Moha nlal and General Secretary Siddique, the executive team members Jagadish, Jayan Cherthala, Baburaj, Unni Mukundan, Kalabhavan Shajon, Suraj Venjarammoodu, Joy Mathew, Suresh Krishna, Tini Tom, Ananya, Vinu Mohan, Tovino Thomas, Sarayu Mohan, Ansiba Hassan and Jomol too have resigned.The mass resignation of AMMA executive members is being perceived as the latest in a series of dramatic developments that followed the release of the Hema Committee report. Emboldened by public and media support, as well as the government's stance that victims would be protected, many female artists have come forward with allegations of sexual misconduct against prominent actors and directors. These revelations have been causing continuous tremors in the Malayalam film industry, taking away the sheen out of the stars.Following sexual allegations against him, AMMA's General Secretary Siddique resigned from his post on Sunday. Although it was rumoured that actor Baburaj would be appointed as the new president of the organisation, he too had to step back after facing similar allegations. With continuous allegations being raised one after another, the



organisation found itself in deep trouble, unable to convincingly justify its position and failing to take a firm stand regarding the ongoing controversy.Though it was expected that the president of the organization, Mohanlal, would address the media regarding AMMA's stance, he informed that he would be unavailable due to some inconveniences. His stance has been severely criticized as he failed to respond to the ongoing controversy. The indifference of AMMA towards the problems faced by female artists, who are also members of AMMA, has been harshly questioned. The mass resignation has come in the wake of this scenario.

# Finally, Modi 3.0 set to go on offensive against opposition

New Delhi: After months of inaction and adopting a defensive approach against the opposition's relentless aggression on various issues during its Modi 3.0 avatar, the Bharatiya Janata Party is set to go on the offensive amid the Assembly poll campaign.Finally, the leadership of the BJP has decided to take the battle to the opposition front as Modi 3.0 embarks on its first Assembly polls offensive, after securing power at the Centre.Sources stated that the saffron party is set to reclaim its nationalist agenda and target the opposition INDIA bloc for hobnobbing with forces inimical to the country's interests.The party will soon launch an outreach campaign in states headed for polls, including Haryana and Jammu and Kashmir.Polls are also soon due in Maharashtra and Jharkhand where this plan will also be implemented.As per the new political strategy, set to be unleashed soon, the BJP is expected to target the Congress asking the grand old party to clear its stand on the abrogation of Article 370.The



move is also expected to have a nationwide effect as the abrogation also initiated a process for the implementation of reservations for underprivileged sections in Jammu and Kashmir.While the Congress has been acting as a champion of reservation across the country over the past few months, its stand on Article 370 is expected to expose the grand old party across the nation.The Congress has entered into an alliance with the National Conference, which has been batting for reinstating Article 370 in the region and the merger of Ladakh into the erstwhile state.The BJP hopes that it can trap the grand old party through its new political strategy. Advertisements displaying the then Prime Dr Manmohan Singh shaking hands with Yaseen Malik are also likely to be part of the media blitzkrieg to be unveiled soon.The return to its aggressive and offensive political strategy has been necessitated for the BJP after weeks of playing defence against a rejuvenated opposition amid a less-than-adequate performance by the saffron party in the recent Lok Sabha polls.Party sources feel that the National Democratic Alliance government will only be able to successfully complete its five-year term if it is able to thwart the opposition's attempts at cornering it on all controversial issues.The government wants to amend its working style urgently after its repeated backtracking and giving into the demand of the opposition, including creating a Joint Parliamentary Committee to look into the proposed amendments to the Waqf Act and scrapping the lateral entry scheme to bureaucracy, during the current tenure of Modi government.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

## సరిపోదా శనివారం. బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?



నాచురల్ స్టార్ నాని ఆగస్టు 29న సరిపోదా శనివారం సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. భారీ అంచనాల మధ్య ఈ సినిమా థియేటర్స్ లో సందడి చేయబోతోంది. ఇప్పటికే నాచురల్ స్టార్ నాని ఈ సినిమా ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉన్నారు. మూవీ రిలీజ్ అవుతున్న అన్ని భాషలలో ప్రమోషన్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. నాని కూడా ఆయా రాష్ట్రాలకు వెళ్లి సినిమాని గ్రాండ్ గా ప్రమోట్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా కంటెంట్ చాలా స్ట్రాంగ్ గా మార్కెట్ లోకి వెళ్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై ఎక్స్పెక్టేషన్స్ కూడా పెరిగాయి. దసరా లాంటి మరో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని సరిపోదా శనివారం చిత్రంతో అందుకోవాలని చూస్తున్నారు. ఈ సినిమా కంటెంట్ కూడా కాస్త కొత్త పాయింట్ తో ఉండబోతుందని ఇప్పటికే రివీల్ అయ్యింది. ఇదిలా ఉంటే ఈ సినిమాపై సాలిడ్ బిజినెస్ జరిగిందని తెలుస్తోంది. వరల్డ్ వైడ్ గా 42 కోట్ల ప్రీ రిలీజ్ వ్యాపారం జరిగిందంట. తెలుగు రాష్ట్రాల రిలీజ్ రైట్స్ ని దిల్ రాజు చాలా కాలం క్రితం 25 కోట్లకు సొంతం చేసుకున్నారంట. ఇప్పుడు దాని బిజినెస్ వ్యాల్యూ 30 కోట్ల వరకు ఉంటుందని టాక్ వినిపిస్తోంది. అలాగే ఓవర్సీస్ లో కూడా ఈ సినిమాపై నాని కెరియర్ లోనే హైయెస్ట్ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిందని తెలుస్తోంది. దీంతో ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ అందుకోవాలంటే 43 కోట్ల షేర్ వరకు కలెక్ట్ చేయాల్సి ఉంటుంది. నాని మార్కెట్ తో పోల్చుకుంటే ఇది పెద్ద టార్గెట్ అయితే ఏమీ కాదని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ఆయన సినిమా ఈజీగా 50 కోట్లకు పైగా కలెక్ట్ చేస్తుందని అంచనా వేస్తున్నారు. సినిమాకి పాజిటివ్ టాక్ వస్తే కచ్చితంగా 100 కోట్ల కలెక్షన్స్ సునాయాసంగా నాని అందుకుంటారని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నారు. నాని కెరియర్ లో హైయెస్ట్ కలెక్షన్స్ దసరా సినిమాకి వచ్చాయి. ఈ సినిమా కలెక్షన్స్ రికార్డ్ ని సరిపోదా శనివారం బ్రేక్ చేస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో తమిళ్ స్టార్ ఎస్. జె. సూర్య ప్రతినాయకుడిగా నటించారు. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా చేసింది. సాయి కుమార్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని చేస్తోన్న రెండో సినిమా ఇది కావడం విశేషం. గతంలో అంటే సుందరానికి అనే క్లాస్ మూవీ వచ్చింది. దాని తర్వాత ఈ సారి ఇద్దరు కలిసి మాస్ బొమ్మతో ప్రేక్షకులని ఎంటర్టైన్ చేయడానికి రెడీ అయ్యారు.

## ఆ హిట్ సాంగ్‌ని విశ్వంభరలోనూ ప్లాన్ చేసారా?



మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఇంద్ర రీ-రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. రెండవసారి రిలీజ్ లోనూ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. విడుదలైన అన్ని చోట్లా చిరు అభిమానులు ఇంద్రని ఆస్వాదించారు. అంతే కాదు పోస్టర్లకు ఎదురుగా నిలిబడి సెల్ఫీలు, ఫోటోలు దిగారు. అటుపై వాటిని సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసి ఆ నాటి సంగతుల్ని గుర్తు చేసుకున్నారు. ఇంద్ర మ్యూజికల్ గా అప్పట్లో సంచలన హిట్ అయింది. మణిశర్మ మ్యూజిక్ అందించిన సినిమాలో అన్ని పాటలు చార్ట్ బ్లాస్టర్ అయ్యాయి. ఇలా సినిమా రీ-రిలీజ్ లోనూ మంచి వసూళ్లు రాబట్టడం పట్ల చిరంజీవి సైతం సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మెగా అభిమానులకు ఆనాటి టేస్ట్ ఒకటి అందివ్వ బోతున్నట్లు రివీల్ చేసారు. ఇంద్రలో భం భం భోలే సాంగ్ మంచి హిట్ అయిన సంగతి తెలిసిందే. సరిగ్గా అలాంటి పాట ఒకటి విశ్వంభరలోనూ ఉంటుందని చిరంజీవి లీక్ చేసారు. కథాగమనంగా అలాంటి పాట సినిమాలో ఉంటుందని తెలిపారు. దర్శకుడు వశిష్ట అలాంటి పాట కావాలని సంగీత దర్శకుడు కీరవాణిని కోరినట్లు చిరంజీవి తెలిపారు. కీరవాణి కూడా ఇస్తానని ప్రామిస్ చేసినట్లు చెబుతున్నారు. మరి కీరవాణి కంపోజ్ చేస్తున్న ఆ పాట ఎలా ఉంటుంది? సాహిత్యం ఎలాం ఉంటుంది? అన్నది చూడాలి. కీరవాణి ఇప్పటికే ఎన్నో హిట్ ఆల్బమ్స్ అందించారు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ లాంటి సినిమాలతో పాన్ ఇండియాలోనే ఎంతో ఫేమస్ అయ్యారు. చివరికి నాటు నాటు పాటకి ఆస్కార్ కూడా వరించిన సంగతి తెలిసిందే. ఇలా ఇంత గొప్ప ట్రాక్ రికార్డు ఉన్న కీరవాణి చిరంజీవి కోసం ఆ మాత్రం చేయలేరా? ఏంటి? ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. చిరంజీవితో నిర్మించడం ఇదే తొలిసారి. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న గ్రాండ్ గా సినిమా రిలీజ్ అవుతుంది.

## దేవర డబుల్ యాక్షన్.. కిల్లర్ లుక్స్



జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమాలో రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు అని మొదటినుంచి అనేక రకాల కథనాలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే మొత్తానికి మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చేశారు.. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ రెండు విభిన్నమైన పాత్రలలో ఎలా కనిపించబోతున్నాడు అనే క్యూరియాసిటీ ఆడియన్స్ లో మొదటి నుంచే హై రేంజ్ లో ఉంది. ఇక స్పెషల్ పోస్టర్ ద్వారా ఆ అంచనాల స్థాయిని మరింత పెంచేశారు. దర్శకుడు కొరటాల శివ ఈ సినిమాతో ఎలాగైనా బాక్స్ ఆఫీస్ వద్ద బౌన్స్ బ్యాక్ అవ్వాలని అనుకుంటున్నాడు. ఎన్టీఆర్ కు కూడా ఈ సినిమా సోలోగా పాన్ ఇండియా లెవెల్ లో సక్సెస్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ అయితే చాలా పవర్ఫుల్ గా ఉండబోతున్నట్లు ప్రేక్షకుల్లో ఒక నమ్మకం అయితే ఉంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్ ను నేడు విడుదల చేశారు. కరెక్ట్ గా సినిమా విడుదల కావడానికి నెలరోజుల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా దేవర పార్ట్ 1 విడుదల కానుంది. ఇక పోస్టర్ లో విభిన్నమైన క్యారెక్టర్స్ కలిగిన ఫేసెస్ ను చూపించారు. ముందుగా ఉన్న మొహంలో కాస్త నవ్వుతో కూడిన ధైర్యవంతుడు కనిపించగా వెనకలో పూర్తిగా కోపంతో ఉన్న మరొక ధైర్యవంతుడు కనిపిస్తున్నాడు. భయ పుట్టించే ఫేసెస్ అనేలా ఒక క్యాప్షన్ కూడా ఇచ్చారు. మొదటి నుంచి కూడా సినిమాలో హీరో పాత్ర నెవ్వర్ బిఫోర్ అనేలా చాలా పవర్ఫుల్ గా ఉండబోతుంది అని హైలెట్ చేశారు. ముఖ్యంగా దూకే ధైర్యమ జాగ్రత్త.. అంటూ సాంగ్ లో కూడా బాగా ఎలివేట్ చేశారు. కాబట్టి ఎన్టీఆర్ ఫాన్స్ అయితే ఈ సినిమా పై చాలా నమ్మకంతో ఉన్నారు. ఇక సినిమా విడుదల డేట్ దగ్గర పడుతున్న సమయంలో ప్రమోషన్స్ హడావుడి పెద్దగా కనిపించడం లేదు అని ఓ వర్గం ఫ్యాన్స్ నుంచి కామెంట్స్ వచ్చాయి. ఇక ఫైనల్ గానే చిత్ర యూనిట్ ఈ పోస్టర్ ద్వారా ఒక మంచి కిక్ అయితే ఇచ్చింది. రాబోయే రోజుల్లో మరిన్ని అప్డేట్స్ ఉంటాయని తెలుస్తోంది. అలాగే మరొక వారం రోజుల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో కూడా ప్రమోషన్స్ చేయనున్నారు. తప్పకుండా ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద 1000 కోట్ల టార్గెట్ ను అందుకుంటుంది అని ఓ వర్గం ఫ్యాన్స్ అయితే ధీమాగా ఉన్నారు. మరి ఆ దిశగా దేవర పార్ట్ 1 సినిమా కలెక్షన్స్ అందుకుంటుందో లేదో చూడాలి.

## స్పిరిట్ ఇదే ఏడాది..కానీ రిలీజ్ మాత్రం అప్పుడే!



డార్లింగ్ ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ వంగ రెడ్డి దర్శకత్వంలో 'స్పిరిట్' ప్రకటనొచ్చి చాలా కాలమవుతోంది. కానీ ఇంతవరకూ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇటీవలే హను రాఘవపూడి చిత్రాన్ని సైతం డార్లింగ్ పట్టాలెక్కించాడు. వాస్తవానికి డార్లింగ్ దర్శకుల లిస్ట్ లో రాఘవపూడి లేనే లేడు. కానీ స్టోరీ నచ్చడంతో? ప్రభాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదలు పెట్టేసాడు. దీంతో ఈ ప్రాజెక్ట్ తో పాటు డార్లింగ్, మారుతి 'రాజాసాబ్' ని కూడా ఏకకాలంలో ముగించాలి. రెండు సినిమాలకు డేట్లు ప్లాన్ డ్ గా సర్దుబాటు చేయాల్సి ఉంది. ఈనేపథ్యంలో సందీప్ రెడ్డితో చేయాల్సిన స్పిరిట్ ఇప్పట్లో పట్టాలెక్కడం కష్టమనుకున్నారంతా? అది వచ్చే ఏడాదే జరుగుతుందని అంతా గెస్ చేస్తున్నారు. కానీ సందీప్ రెడ్డి మాత్రం ఇదే ఏడాది తన సినిమా మొదలవుతుందని తాజాగా ప్రకటించాడు. ప్రత్యేకంగా నెల తేదీ అంటూ చెప్పలేదు గానీ త్వరలోనే 'స్పిరిట్' కూడా మొదలవుతుందన్నాడు. కానీ రిలీజ్ మాత్రం రెండేళ్లు సమయం పడుడుతుందంటున్నాడు. అంటే సినిమా ఇప్పుడు మొదుల పెడితే 2026 లోనే 'స్పిరిట్ 'రిలీజ్ అవుతుంది. అంతవరకూ ప్రేక్షకాభిమానులు తన సినిమా గురించి ఎదురు చూడొద్దని క్రిస్టల్ క్లియర్ గా చెప్పేయడం అన్నమాట. ఇది మంచిదే. లేదంటే అనవసరంగా నెట్టింట ట్రోలింగ్ బారిన పడాల్సి ఉంటుంది. స్పిరిట్ ని మొదలు పెట్టి మెల్లగా షూటింగ్ చేస్తారని తెలుస్తోంది. అంటే షూటింగ్ కోసమే రెండేళ్లు సమయం కేటాయించినట్లు. సందీప్ వంగ షూటింగ్ కోసం ఎక్కువగానే సమయం తీసుకుంటాడు. తొలి సినిమా 'అర్జున్ రెడ్డి', అటుపై' కబీర్ సింగ్', 'యానిమల్' చిత్రాలకు బాగానే సమయం తీసుకున్నాడు. పాన్ ఇండియా హీరో ప్రభాస్ ని డీల్ చేయాలంటే? మరింత సమయం తప్పనిసరిగా భావించినట్లు తెలుస్తోంది.

## బీసీసీఐ కార్యదర్శి అంటూ వార్తలు.. స్పందించిన రోహన్ జైట్లీ

ప్రస్తుతం బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న జై షా ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. షా ఐసీసీ ఛైర్మన్‌గా వెళితే బీసీసీఐ కార్యదర్శిగా ఎవరు ఎన్నికవుతారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే దిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ ఈ బాధ్యతలను చేపడతారని వార్తలొచ్చాయి. ఈ ప్రచారాన్ని తాజాగా ఆయన ఖండించారు. అవన్నీ తప్పుడు కథనాలని కొట్టిపారేశారు. ప్రస్తుతం తాను దిల్లీ ప్రిమియర్ లీగ్‌ను ప్రమోట్ చేయడంపైనే దృష్టిసారించినట్లు తెలిపారు. రోహన్.. భాజపా దివంగత నాయకుడు అరుణ్ జైట్లీ కుమారుడు. తండ్రి లాగే ఆయన కూడా న్యాయవాది. నాలుగేళ్ల కింద దిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ప్రస్తుతం ఐసీసీ ఛైర్మన్‌గా ఉన్న గ్రెగ్ బార్క్లే మరో పదవీకాలం పాటు కొనసాగేందుకు ఆసక్తి చూపడం లేదు. అతడి పదవికాలం నవంబర్‌లో ముగుస్తుంది. దీంతో ఐసీసీ ఛైర్మన్‌గా జై షా ఎన్నిక లాంఛనమే కానున్నట్లు సమాచారం. 16 మంది సభ్యులలో 15 మంది మద్దతు అతడికి ఉంది. అయితే జై షా ఎప్పుడు నామినేషన్ దాఖలు చేస్తాడనే విషయంలో ఇంకా క్లారిటీ లేదు. నామినేషన్ వేయడానికి మంగళవారమే (ఆగస్టు 27) ఆఖరు తేదీ. బీసీసీఐ కార్యదర్శి రేసులో బోర్డు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, కోశాధికారి ఆశిష్ షెలార్, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధూమల్, క్యాబ్ అధ్యక్షుడు అవిషేక్ దాల్మియా.. ఇలా చాలా మందే పోటీలో ఉన్నారు.

## ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్.. భారత జట్టు ఇదే



ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ అక్టోబరు 3 నుంచి 20 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ మెగా టోర్నీ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, ఓపెనర్ స్మృతి మంధానను వైస్ కెప్టెన్‌గా కొనసాగించారు. వికెట్‌కీపర్ యాస్తికా భాటియా, ఆల్‌రౌండర్ శ్రేయంకా పాటిల్‌ను ఫిట్‌నెస్ సాధిస్తే జట్టుతోపాటు యూఏఈకి వెళ్తారు. ఉమా ఛెత్రి, తనుజా కన్వర్, సైమా ఠాకూర్‌ను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. వాస్తవానికి ఈ ప్రపంచ కప్ బంగ్లాదేశ్‌లో జరగాల్సింది. కానీ, అక్కడ అధికార మార్పిడి నేపథ్యంలో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది. మొత్తం 10 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్‌లోని ప్రతి జట్టు ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన టీమ్‌లు సెమీస్‌కు చేరతాయి. గ్రూప్ ఏలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక.. గ్రూప్ బిలో సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. భారత్ అక్టోబర్ 4న న్యూజిలాండ్, 9న శ్రీలంక, 13న ఆస్ట్రేలియాతో తలపడనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ మ్యాచ్ అక్టోబర్ 6న దుబాయ్‌లో జరగనుంది. అక్టోబర్ 17, 18న నిర్వహించే సెమీ ఫైనల్స్‌తోపాటు అదే 20న జరిగే ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. భారత్ సెమీస్‌కు చేరితే తొలి సెమీ ఫైనల్‌లో తలపడనుంది. భారత జట్టు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, పుజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయంకా పాటిల్‌లి, సంజనా సంజీవన్.

## ఆ బాధలో ఉన్నప్పుడు రోహిత్ శర్మ వచ్చి..: రింకు సింగ్



ఐపీఎల్‌తో పాటు భారత జట్టు తరఫున నిలకడగా ఆడుతున్న రింకు సింగ్‌కు 2024 టీ20 ప్రపంచ కప్‌లో చోటు దక్కకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ టోర్నీకి రింకును రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. జట్టులో చోటు దక్కకపోవడంతో ఈ యువ క్రికెటర్ చాలా నిరాశ చెందాడు. ఆ సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ తనకు అండగా నిలిచాడని రింకు తాజాగా పేర్కొన్నాడు. "రోహిత్ శర్మ నా దగ్గరకు వచ్చి జరిగిందేదో జరిగింది వదిలేయ్. నీ బాధ నాకు అర్థమైంది. నువ్వు చాలా చిన్నవాడివి. భవిష్యత్తులో ఎన్నో ప్రపంచకప్‌లు జరుగుతాయి. ఇదే ఆటతీరును కొనసాగిస్తూ ముందుకుసాగు. ప్రతి రెండేళ్లకోసారి ప్రపంచకప్ ఉంటుంది. దానిపై దృష్టి పెట్టు, నిరాశ చెందకు" అని భారత కెప్టెన్ తనకు మద్దతుగా నిలిచాడని రింకు సింగ్ గుర్తు చేసుకున్నాడు. "రోహిత్ శర్మ కెప్టెన్సీ అంటే ఇష్టం. చాలా ఉత్సాహంగా ఉంటాడు. అతడితో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తా. విరాట్ కోహ్లీ అంటే కూడా అభిమానం. ఎందుకంటే జట్టును నడిపించే సమయంలో దూకుడు చాలా ముఖ్యం. కోహ్లీ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది" అని ఈ యువ ఆటగాడు పేర్కొన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న యూపీ ప్రీమియర్ లీగ్ 2024లో రింకు.. మేరఠ్ మావెరిక్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్‌లో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com